

# దేశానికి మోడల్‌గా తెలంగాణ విపత్తు నిర్వహణ వ్యవస్థ

- రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థకు పునర్వ్యవస్థీకరణ
- నదీపరివాహక ప్రాంతాల నివాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం
- పథకాల ఫలితాలు పేదల గుడిసె వరకు చేరాలి
- కలెక్టర్లకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన
- 8 జిల్లాల కలెక్టర్లతో సచివాలయంలో సమావేశం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 2 :-** ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అధారిటీ (తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ)ని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థను పునర్వ్యవస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్ధిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటర్ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి.సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలి. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం. నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చ్ఛేరనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తాం."

భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుక్కున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్దం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్ద సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేక పోయానని ఈ సందర్బంగా మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమీషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమీషనర్ సృజన, సిపి డిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజమ్ముల్ ఖాన్ పాల్గొన్నారు

**ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి అమలుకు కలెక్టర్లే మార్గదర్శకులు**

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం దార్శనికతతో తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలు, పేదల కలలను సాకారం చేసే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేసి వాటి ఫలితాలు పేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లపైనే ఉందని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా రూపుదిద్దుకున్న ఈ రెండు పథకాలను విజయవంతంగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్లు నిరంతరం శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు

మిగతా... 8



నవభూమి
హైదరాబాద్
03 జులై,2025 గురువారం పేజీలు:12
www.epaper.navabhoomi.in

# సిగాచి పరిశ్రమ బాధితులకు ప్రభుత్వ సహకారం

- క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- పరామర్శించిన ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి రాజనర్సింహ, ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 2:** సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడి మదీనగూడలోని ప్రణామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరామర్శించారు. చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఎంబిసి చైర్మన్ జెరిపేటి జైపాల్, రంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి, కార్పొరేటర్లు వి.జగదీశ్వర్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, పూజిత జగదీశ్వర్ గౌడ్, సీనియర్ నాయకుడు రెడ్డి రఘునాథ్ రెడ్డి, తదితర నాయకులు పరామర్శించి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రణామ్ ఆసుపత్రి ఎండి డాక్టర్ మనీష్ గౌర్ ని క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ పాశ మైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటన తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు.

# బోరబండ రౌడీషీటర్ హత్య కేసు ఛేదన

- బోరబండ రౌడీషీటర్ హత్య కేసును ఛేదించిన కూకట్‌పల్లి పోలీసులు
- సోషల్ మీడియాలో గుర్తింపు కోసమే షాహెద్ హత్య
- హత్యకు పాల్పడ్డ ముగ్గురు అరెస్టు



**కూకట్‌పల్లి, జూలై 2 (నవభూమి ప్రతినిధి):** నగరంలో సంచలనం రేపిన రౌడీ షీటర్ సయ్యద్ షాహెద్ హత్య కేసును కూకట్‌పల్లి పోలీసులు అలర్ట్‌గా వ్యవహరించి, కేవలం 24 గంటల్లోనే ఛేదించారు. ఈ మేరకు కూకట్ పల్లి పోలీస్ స్టేషన్లో బుధవారం బాలనగర్ డిసిపి సురేష్ కుమార్, కూకట్ పల్లి ఏసిపి రవికిరణ్ రెడ్డి, సిఐ రాజేష్ లతో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటుచేసి నిందితుల వివరాలను వెల్లడించారు.



## ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష సమావేశం

# అభివృద్ధికి సదభిప్రాయంతో ముందడుగు

- ఇరిగేషన్, వ్యవసాయం, రోడ్లు, ఇండ్ల నిర్మాణంపై మంత్రుల సమగ్ర సమీక్ష
- పథకాల అమలులో పారదర్శకత, వేగం అవసరం, ఇన్చార్జి మంత్రి లక్ష్మణ్ కుమార్
- రేషన్ కార్డుల పంపిణీ, భూసేకరణ, రోడ్డు పనులపై మంత్రుల స్పష్టత
- ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు










**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 2–** బుధవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వ్యవసాయ సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని రకాలుగా అండగా ఉంటుందని, ప్రతిరోజు రైతులకు సంబంధించిన అంశాలపై మండల స్థాయి అధికారులతో జిల్లా అధికారి పర్యవేక్షణ చేయాలన్నారు. రైతు భరోసా, రైతు బీమా, ఎరువులు, విత్తనాల విషయంలో ప్రత్యేక దృష్టి నిలపాలని చెప్పారు. గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని, అలాకాకుండా తమ ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రైతు భరోసా వంటి ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటిని పూర్తిచేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇరిగేషన్ ప్రాజెక్టులు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి విద్యుత్ శాఖ అధికారులు శాసనసభ్యుల విజ్ఞప్తుల మేరకు సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి పక్షం రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.

రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాడ ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా తుంగతుర్తి నియోజకవర్గం, తిరుమలగిరిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అప్పటివరకు రేషన్ కార్డుల కై వచ్చిన దరఖాస్తులన్నింటిని ఈనెల 13 లోగా పరిశీలించి అర్హులైన వారందరినీ ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని,జిల్లా ప్రజాప్రతినిధులు ,అధికారులు అందరూ కలిసి ఉమ్మడి జిల్లాను ఒక స్థాయికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రాజక్టు లన్నింటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని, ప్రాజెక్టుల భూసేకరణ పై శాసనసభ్యులు ప్రత్యేక దృష్టి నిలపాలని కోరారు. ఎస్ఎల్బీసీ పనుల పునః ప్రారంభానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నామని, భారత సైన్యం లో పనిచేసిన అధికారులను డిప్యూటేషన్ పై తీసుకొని ఎలక్ట్రో మాగ్నెటిక్ లీడర్ సర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డిండి, హెచ్ ఎల్ సి లైనింగ్ , నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ బునియాధిగాని కాలువ, పిల్లాయిపల్లి కాలువ, ధర్మారెడ్డి కాలువలను పూర్తి చేస్తామని అయితే వీటి భూసేకరణను పూర్తి చేసే విషయంపై శాసనసభ్యులు దృష్టి నిలపాలని కోరారు.

అధికారులు ఆయా పథకాలకు లబ్ధిదారులు ఎంపికలో అవినీతికి ఆస్కారం లేకుండా చూడాలని, నిజాయితీ, పారదర్శకతతో ప్రజలకు కనిపించేలా పని చేయాలని, నెలలో రెండుసార్లు సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆర్ అండ్ బి ద్వారా నల్గొండ జిల్లాకు ఎక్కువ నిధులు తేవడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని నిధులు ఇచ్చేందుకు కృషి చేస్తానని 45 కోట్లతో సంగెం బ్రిడ్జికి మంజూరు ఇవ్వడం జరిగిందని, నల్గొండ –మల్లేపల్లి –దేవరకొండ రహదారులను హామ్ రోడ్ కింద మంజూరు చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 1200 కోట్ల రూపాయలతో అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు హాం పథకం కింద డబుల్ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందని, పంచాయతీరాజ్ రోడ్లను సైతం హామ్ కింద కు తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఎస్ ఎల్ బి సి, టన్నెల్ పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని ,ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పై ప్రత్యేకంగా రివ్యూ చేస్తామని ,ఇన్చార్జి మినిస్టర్ జిల్లాకు ఎక్కువ సమయం కేటాయించాలని, ప్రాథమిక వైద్యం, విద్య ప్రభుత్వానికి అతి ముఖ్యమైనవని, వీటిపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని , విద్యలో భాగంగా ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ పనులను త్వరలోనే ప్రారంభం చేయనున్నామని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో బాగా పనిచేయాలని, ఎస్డిఎఫ్ కింద ప్రతి ఎమ్మెల్యేలకు తక్షణమే ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని , ఇందుకు సంబంధించి టోకెన్లు రైజ్ చేయాలని ఎమ్మెల్యేలతో కోరారు. ఎనిమిది నెలల్లో నల్గొండ కలెక్టరేట్లో చేపట్టిన అదనపు బ్లాకు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.

రాచకాలవల గుర్రపుడెక్కలతో నిండిపోయిందని, ఈ కాల్వ పై సమన్వయ లోపం ఉందని, అలాగే నిర్వహణకు నిధులు లేవని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చమల కిరణ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు

నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ చిత్రియాల్, రాములోరి బండ లిఫ్ట్ ల గురించి మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాళేశ్వరం 15వ ప్యాకేజీ 8 కిలోమీటర్ల కాలువ తవ్వితే 20 చెరువులకు నీరు వస్తుందని, అందువల్ల కొత్త డి పి ఆర్ కు అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే రుణమాఫీకి సంబంధించి ఏపీజీవీబీ బ్యాంకులో ఖాతాలు ఉన్న రైతులకు ఐఎఫ్ఎస్ సి కోడ్ సమస్య వల్ల నిధులు వెనక్కి వెళ్ళాయని, ప్రభుత్వంతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

బస్వాపూర్ పునరావస కేంద్రానికి నిధులు ఇవ్వాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరగా, నిధులు విడుదల చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు .

న్యాజనసాగర్ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టు ట్రాన్స్కో బిల్లులను మంజూరు చేయాలని, గుర్రంపోడు బస్టాండు ఏర్పాటు విషయమై ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ 20 ఫీట్లు వెనక్కి జరపాలని, డొంకతండ, బోయ గూడెం గ్రామాలలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల స్వీకరించిన దరఖాస్తులు కనిపించడం లేదని, వెబ్సైట్ ను మరోసారి ఓపెన్ చేయించి ప్రజల నుండి మరోసారి దరఖాస్తులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. న్యాజనసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి కోరారు .

రాచకాలువకు ఇన్చార్జి ఇంజనీరింగ్ అధికారిని నియమించాలని, రుద్రమదేవి చెరువు 800 మీటర్లు తీస్తే చెరువు నిండుతుందని అందువల్ల వీటిపై దృష్టి సారించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కోరిన మేరకు మంత్రి వెంటనే ఈ విషయంపై చర్య తీసుకుంటామని తెలిపారు.

దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ పెండ్లిపాకల ఎత్తిపోతల పథకం గురించి మాట్లాడారు.

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లేముల భూసేకరణకు నిధులు మంజూరు చేయాలని, ఐటిపాముల భూసేకరణ పూర్తి చేయాలని, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వల కు శంకుస్థాపన చేయాలని, రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ మునుగోడు పరిధిలోని శివన్న గూడెం ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయాలని, రెండో విడత ఎక్కువ మందికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ,ఇదివరకే బేస్మెంట్ నిర్మించుకున్న వారికి సడలింపు ఇవ్వాలని ,సంస్థాన్ నారాయణపూర్ లో ఇసుక కొరత ఉందని ఆ సమస్యను పరిష్కరించాలని, ప్రైవేట్ ఆస్పత్రులు, విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని కోరారు .

సమావేశం ప్రారంభమైన వెంటనే నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, నీటిపారుదల ,విద్య, వ్యవసాయం, వైద్యం ,ఆరోగ్యం, భూభారతి, మహిళా శక్తి, సంక్షేమం తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశానికి వివరించారు .

ఉమ్మడి జిల్లా వ్యవసాయ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వారి శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు.

ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ,రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# స్టోర్మ్ వాటర్ డ్రైన్ పైపులైన్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్-నవభూమి:** చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యవేక్షించిన బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్.బ్యాంక్ కాలనీలోని స్టోర్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులకు ఎలక్ట్రికల్ పోల్స్ అడ్డు రావడంతో ఎస్సీ అశోక్ రెడ్డికి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తెలియజేయడం జరిగింది. ఎస్సీ అశోక్ రెడ్డి,కార్పొరేటర్ గీతా ప్రవీణ్,ఉప్పల్ సర్కిల్ ఇంజనీరింగ్ ఈఈ హరిలాల్ డిఈ వెనల్ గౌడ్,ఏఈ రాధికతో ప్రత్యక్షంగా పర్యవేక్షించి స్టోర్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను పర్యాయవేక్షిస్తున్న సమయాన అడ్డుగా ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్ ని వెంటనే తొలగించాలని జిహెచ్ఎంసి అధికారులకి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఎలక్ట్రికల్ పోల్స్ ని క్రేన్ ల ద్వారా తొలగించి స్టోర్మ్ వాటర్ ట్రైన్ పైప్ లను సాఫీగా వేయడం జరిగింది. కార్పొరేటర్ గీత ప్రవీణ్,ఎస్సీ అశోక్ రెడ్డి,జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి,బ్యాంక్ కాలనీ అసోసియేషన్ బ్యాంక్ కాలనీ సెక్రటరీ గాఫుర్ భాయ్,సందీప్,శేఖర్,రమేష్, శ్రీనివాస్,మనోజ్,తదితరులు పాల్గొన్నారు

# మచ్చ బొల్లారం డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చి దిద్దడానికి కృషి, కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 2:** మచ్చ బొల్లారం డివిజన్ లోని లాల్ రెడ్డి కాలనీలో తొమ్మిది లక్షల వ్యయంతో కూడిన అంతర్గత రోడ్డుకు శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ జితేంద్రనాథ్. ఆయన మాట్లాడుతూ మచ్చ బొల్లారం డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా అభివృద్ధిపరిచి కాలనీవాసులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించుట తన ముఖ్య కర్తవ్యం అని తెలియపరిచారు. కార్యక్రమంలో కాలనీవాసులు ఆనంద్ రెడ్డి జీవన్ రావు రాంప్రసాద్ గోపి గోపాల్ బాలకృష్ణ భాను పద్మ స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి సర్వేష్ యాదవ్ శ్రీశైలం యాదవ్ దేవేందర్ వెంకట్ గౌడ్ నర్సింగ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# పోశెట్టి గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**కూకట్‌పల్లి, జూలై 2, (నవభూమి ప్రతినిధి) :** ఆల్విన్ కాలనీ 124వ డివిజన్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోశెట్టి గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనను డివిజన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, పిల్ ప్రసాద్, కాసాని శంకర్, మోజస్, అర్జున్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



# యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

- ప్రజల సుఖశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు
- వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించిన మహేందర్ రెడ్డి
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న యువనేత రనీష్ రెడ్డి ప్రభృతులు





**హైదరాబాద్, జూలై 2 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మంగళవారం నాడు యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనతో పాటు తనయుడు, యువనేత పట్నం రనీష్ రెడ్డి, కుటుంబ సభ్యులు, అనుచరులు ఈ పుణ్య సందర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల నుంచి ఆశీర్వచనాలు స్వీకరించారు. ఈ దర్శనంలో భాగంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఐశ్వర్యం కలగాలి" అంటూ స్వామివారిని ప్రార్థించానని తెలిపారు. ప్రజాసేవే ధ్యేయంగా నిరంతరం పని చేస్తామని, ఆధ్యాత్మికతతో ప్రజల సంక్షేమాన్ని కోరడం కూడా ఒక సేవేనని ఆయన పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో, భక్తి భావంతో సాగింది

# ఎక్తా గ్రూప్‌తో కలిసి గుడ్‌వర్క్స్ కోవర్క్ హైదరాబాద్‌లో ఎంట్రీ

- మేనేజ్డ్ ఆఫీసులు, జీసీసీ ఎనేబుల్‌మెంట్ లక్ష్యంగా వ్యూహాత్మక విస్తరణ



**హైదరాబాద్, జూలై 2, (నవభూమి):** భారతదేశంలో ప్రీమియం మేనేజ్డ్ ఆఫీసుల ప్రొవైడర్‌గా పేరుగాంచిన గుడ్‌వర్క్స్ కోవర్క్, ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఎక్తా గ్రూప్‌తో భాగస్వామ్యంగా హైదరాబాద్ మార్కెట్‌లోకి ప్రవేశిస్తోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న జీసీసీ మరియు ఎంటర్‌ప్రైజ్ హబ్‌లను దృష్టిలో పెట్టుకొని ఈ విస్తరణను ప్రకటించింది. ఈ భాగస్వామ్యంతో హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌ల్లో కలిపి 1.5 లక్షల చదరపు అడుగుల 'గ్రేడ్ ఎ ' కార్యాలయ స్థలం అభివృద్ధి చేయనున్నారు. స్టార్టప్‌లు, స్కేల్‌అప్‌లు, జీసీసీలకు అనుకూలంగా మేనేజ్డ్, స్కేలబుల్ సొల్యూషన్లను అందించనున్నారు. గుడ్‌వర్క్స్ "సంసోవీ జీసీసీ" అనే ప్రత్యేక ప్లాట్‌ఫాంను ప్రారంభించనుంది. ఇది విదేశీ సంస్థలకు భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించేందుకు అవసరమైన మౌలిక వనరులు, నిబంధనలు, టాలెంట్, సలహా సేవలు అందిస్తుంది. హైదరాబాద్ దీని కేంద్రంగా నిలవనుంది.

గుడ్‌వర్క్స్ కో-ఫౌండర్ మరియు సీఈఓ విశ్వాస్ ముదగల్ మాట్లాడుతూ, "హైదరాబాద్ ఇప్పుడు జీసీసీల విస్తరణకు కేంద్రబిందువు. ఎక్తా గ్రూప్‌తో కలిసి మేము ఆఫీసులతో పాటు భారత మార్కెట్ ప్రవేశానికి సేవల్ని కూడా అందించబోతున్నాం" అని తెలిపారు. ఎక్తా గ్రూప్ ఛైర్మన్ శ్రీనివాస ముసాని మాట్లాడుతూ, "గుడ్‌వర్క్స్‌ను స్వాగతించడం మాకు ఆనందం. ఈ భాగస్వామ్యం గ్లోబల్ ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించే కార్యాలయ అభివృద్ధికి దోహదం చేస్తుంది. త్వరలో విశాఖపట్నం, విజయవాడలలో కూడా విస్తరిస్తాం" అని అన్నారు. ప్రస్తుతం గుడ్‌వర్క్స్ దేశవ్యాప్తంగా 8 లక్షల చదరపు అడుగుల కార్యాలయాలు నిర్వహిస్తోంది. హైదరాబాద్ కేంద్రాల ప్రారంభంతో ఈ స్థాయి 10 లక్షల చదరపు అడుగులకు చేరనుంది. హైటెక్ సిటీలో తొలి కేంద్రం 2025 మూడో త్రైమాసికంలో ప్రారంభం కానుండగా, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కేంద్రం ఏడాది చివర్లో ప్రారంభమవుతుంది. ఈ వ్యూహాత్మక అడుగు గుడ్‌వర్క్స్ మరియు సంసోవీ బ్రాండ్‌లను భారతదేశంలో ప్రముఖ జీసీసీ పరిష్కారాలుగా నిలబెడుతుంది

# పదవీ విరమణ పొందిన ఇంజనీర్‌కు గాదె శివ చౌదరి ఘనసత్కారం

- వెంకటరత్నం అనుభవాన్ని సమాజానికి ఉపయోగపడేలా వినియోగించాలి





**కూకట్‌పల్లి, జూలై 2, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ ఇరిగేషన్ శాఖలో ఇంజనీర్‌గా విశేష సేవలు అందించిన వెంకటరత్నం పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ యువనేత గాదె శివ చౌదరి ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సత్యనారాయణ, రామారావు చౌదరి, కిలారు బాబు, రాజు, వెంకటరత్నం సోదరుడు నాని, కాలనీ పెద్దలు, సన్నిహితులు పాల్గొన్నారు. పూలమాలలు వేసి, కేక్ కట్ చేయించి, సత్కార ఘట్టాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన యువనేత శివ చౌదరి మాట్లాడుతూ... వెంకటరత్నం అనుభవాన్ని సమాజానికి ఉపయోగపడేలా వినియోగించాలన్నారు. కాలనీ అభివృద్ధికి ఆయన సమయం, సేవలు ఎంతో అవసరం అన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకువచ్చినట్లయితే, వాటిని పరిష్కరించే దిశగా కలిసికట్టుగా ముందుకు సాగుదాం అని పేర్కొన్నారు. వెంకటరత్నం ఈ అభినందన కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలనీ అభివృద్ధికి తనవంతు సహకారం అందించేందుకు సుముఖత ప్రకటించారు

## మొహర్రం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మర్రి





**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, జూలై 2:** బురాన్ కాలనీ హౌసింగ్ సొసైటీలో ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ తో కలిసి వారికి మొహరం పండుగ పురస్కరించుకుని కావలసిన వసతుల పై ఆరా తీశారు. నమాజ్ లో పాల్గొన్నారు తదనంతరం భూదేవి నగర్లో 12 లక్షల రూపాయల ఖర్చుతో కూడిన రోడ్డు కు ,శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ నంది కంటి శ్రీధర్ అనిల్ కిషోర్ గౌడ్ సయ్యద్ మోసిన్ ప్రభాకర్ విజయ్ శేఖర్ జమ్మిదార్ స్థానికులు రామిరెడ్డి రాథోడ్ రంగారావు ఏ ఈ అరుణ్ పాల్గొన్నారు

## మేడ్చల్-మల్కాజిరి కలెక్టరేట్లో 'ఆపరేషన్ ముస్కాన్ -11'

### అభి సాయి దత్త ట్రస్ట్,ప్రసాద్ ఫౌండేషన్ భూక్య ప్రసాద్‌కు కలెక్టర్ సన్మానం




**ఉప్పల్ -నవభూమి:** మేడ్చల్-మల్కాజిరి జిల్లా కలెక్టరేట్లో "ఆపరేషన్ ముస్కాన్11" కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్,జిల్లా మేజిస్ట్రేట్ మిక్కిలినేని మను చౌదరి, తెలంగాణ రాష్ట్ర బాల హక్కుల పరిరక్షణ కమిషన్, చైర్పర్సన్,సభ్యులు, పలు ప్రభుత్వ శాఖల ప్రతినిధులు, వివిధ ఎన్జీవోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా "అభి సాయి దత్త ట్రస్ట్,ప్రసాద్ ఫౌండేషన్ భూక్య ప్రసాద్ చిన్నారుల రక్షణ, సంక్షేమం కోసం ఆయన చేస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా,కలెక్టర్ చేతుల మీదుగా సన్మానించారు. అలాగే ఇతర ఎన్జీవో ప్రతినిధులను కూడా సత్కరించి ప్రోత్సహించారు

## అక్రంను పరామర్శించిన జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా

**కొత్తగూడెం జూలై 2 నవభూమి ప్రతినిధి:** కాంగో లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అనీస్ తండ్రి, రిటైర్డ్ సింగరేణి కార్మికుడు అక్రమ్ ను సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా బుధవారం పరామర్శించారు. శ్రీనగర్ కాలనీ లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా వెంట సిపిఐ నాయకులు లగడపాటి రమేష్ చంద్ ఉన్నారు

## కళాశాలకు ఎలాంటి గుర్తింపు లేకుండా అక్రమంగా అడ్మిషన్లు

- తరగతులు నిర్వహిస్తున్న అభ్యాస కళాశాలపై చర్యలు తీసుకోవాలి
- యుఎస్ఎఫ్ఐ కార్యదర్శి బ్యాగరి వెంకటేష్




**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 02 :** కళాశాలకు ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్లు తీసుకొని, తరగతులు నిర్వహిస్తున్న అభ్యాస కాలేజీ పై అధికారులతో చర్యలు తీసుకోవాలని యు ఎస్ ఎఫ్ ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బ్యాగరి వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం అల్వాల్ పట్టణంలోని అభ్యాస జూనియర్ కళాశాల వద్ద యు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్వాల్ పట్టణంలో అభ్యాస కాలేజ్ వారు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా అడ్మిషన్లు తీసుకొని విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తూ అధిక ఫీజులను వసూలు చేస్తూ కొనసాగిస్తున్నారని ఆరోపించారు. గుర్తింపు లేని అభ్యాస కళాశాలను వెంటనే సీజ్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ధర్నా చేపట్టారు. ఇలాంటి అనుమతులు లేకుండా రాజస్థాన్ కోటా లెక్చరర్స్ పేరుతో విద్యార్థుల నుండి అధిక సంఖ్యలో ఫీజులు వసూలు చేస్తూ కళాశాల కొనసాగిస్తున్నారని అన్నారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు స్పందించి ఇలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న అభ్యాస కళాశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఖుషి, నాయకులు వినయ్, నవీన్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## అమెరికా చేతిలో తొత్తుగా మారిన నరేంద్రమోదీ

- 140 కోట్ల ప్రజల ప్రయోజనాలను ట్రంప్‌కు తాకట్టు పెట్టిన మోదీ విధానాలపై పోరాడుదాం
- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో అమెరికా కాన్సులేట్ ముట్టడి భగ్నం, నేతల అక్రమ అరెస్ట్ చేసిన పోలీసులు
- ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు,కార్యదర్శివలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర




**ఉప్పల్ -నవభూమి:** 140 కోట్ల ప్రజల ప్రయోజనాలను ట్రంప్ కు తాకట్టు పెట్టిన మోదీ విధానాలు నశించాలని, అమెరికా చేతిలో తొత్తుగా మారిన నరేంద్రమోదీ అని, భారతీయులపై అమెరికా దుర్మార్గ చర్యలు ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఛలో అమెరికా రాయబార కార్యాలయ(అమెరికన్ కాన్సులేట్) ముట్టడి కార్యక్రమాన్ని హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి ర్యాలీగా వెళ్లిన నేతలను,ర్యాలీని అడ్డుకుని తోపులాటలో పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి అబ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. మోదీ,ట్రంప్ వేషధారణలతో,నల్ల చొక్కాలను ధరించి నిరసన చేయడం జరిగింది,ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలు మాట్లాడుతూ దివాళా కోరు ఉగ్రవాద ప్రేరేపిత దేశం పాకిస్తాన్ కు అమెరికా రెడ్ కార్పెట్ వేస్తూ తన సామ్రాజ్యవాద విష పోకడలను అనుసరిస్తుందని ధ్వజమెత్తారు. ఔర్ ఏక్ బార్ ట్రంప్ సర్కార్ అంటూ అమెరికాలో జరిగిన అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో మోదీ ట్రంప్ గెలుపు కోసం భారతీయులతో మీటింగ్ ఏర్పాటు చేసి ట్రంప్ ను గెలిపించాలని మోదీ కోరడం సిగ్గు చేటు అన్నారు. అనంతరం ఎన్నికల్లో గెలిచిన ట్రంప్ భారతీయులపై తన కర్కషాన్ని ప్రదర్శించడాన్నారు.ఇటీవల కాలంలో జరిగిన భారత్, పాక్ యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ నిసిగ్గుగా మీడియాకు చెప్పినా, మోదీ ఖండించలేదన్నారు. వాస్తవానికి అమెరికాలోని వైట్ హౌస్ లో ట్రంప్, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసీమ్ మునీర్ ను ఆహ్వానించిన సందర్భంలోనే , మన దేశ ప్రధానమంత్రి మోదీ ను ఆహ్వానించడం, మన ప్రధాని హాజరవ్వడం చూస్తే ట్రంప్ 140కోట్ల ప్రజలను అవమానించడమేనని వారు ధ్వజమెత్తారు. ఐ లవ్ పాకిస్తాన్ అంటూ ట్రంప్ పలుమార్లు అన్నాడని, వ్యాపార దృక్పథంతో మాత్రమే ట్రంప్ ఆలోచిస్తునాడే తప్ప, భారత్ తో స్నేహ సంబంధం పచ్చి మోసం,దగా అని అన్నారు. ఇటీవల పాకిస్తాన్కు ప్రపంచ బ్యాంకు నుండి 15వేల కోట్లు రుణాలు ఇప్పించింది ట్రంప్ కాదా? ట్రంప్ భారత్ కు చేస్తున్న దుర్మార్గాలను నరేంద్ర మోదీ ఖండించకుండా, 140కోట్ల ప్రజల సార్వభౌమత్వాన్ని, సమగ్రతను తాకట్టు పెట్టొచ్చా? ఇప్పటికైనా సామ్రాజ్యవాద అమెరికా నీచ పోకడలను మోదీ వ్యతిరేకించాలని వారు డిమాండ్ చేశారు.మొన్నటి వరకు భారత్ కు తిరిగొచ్చిన వారందరూ మెరుగైన ఉపాధికోసం అమెరికా బాటపట్టినవాళ్లేనని, ఆస్తులు తాకట్టుపెట్టి, అందిన చోటల్లా అప్పులు చేసి ఏజెంట్లకు డబ్బులు ధారపోసి మరీ అక్కడికి వెళ్లారన్నారు. అలాంటి వారిని తిప్పి పంపడంలో కర్కశత్వం ప్రదర్శించడమూ సమంజసం కాదని, యుద్ధఖైదీల పట్ల కూడా అమానుషంగా వ్యవహరించరాదన్నది నాగరిక ప్రపంచ కట్టుబాటు. ఈ కట్టుబాట్ల సంగతి అటుంచితే కనీస మానవత్వం కూడా చూపించని ట్రంప్ సర్కారు పోకడలు గర్హనీయమైనవన్నారు. కరడుగట్టిన నేరస్తుల్లా చేతులు, కాళ్లకు సంకెళ్ళ, సరుకుల రవాణా చేసే సైనిక విమానాల్లో కుక్కేసిన మూటల్లా సుమారు ముప్పై గంటలకు పైగా ప్రయాణం.. ఇది మన దేశ వలసదారుల తరలింపుపై అమెరికా అమానుష వైఖరి అని ధ్వజమెత్తారు. ఒక వైపు భారత్ తో తమకు స్నేహ సంబంధాలున్నాయని చెబుతూనే మనవారిని అవమానకరంగా, అమానవీయంగా మన దేశానికి పంపిన సంఘటన దారుణమన్నారు.మేరా భారత్ మహాన్' అని ఉపన్యాసాలు సందించే మోదీ గొంతు మాత్రం కనీసంగా కూడా పెగల్లేదని ఎద్దేవా చేశారు.మోదీ,బీజేపీ వల్ల 'వికసిత భారత్'లో నిరుద్యోగం భయంకర స్థాయికి చేరుకుంది. ప్రధాని అభ్యర్థిగా 2014 ఎన్నికల్లో యువతకు మోదీ ఇచ్చిన ప్రధాన హామీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, ఇప్పటి వరకు ఒక్క కొత్త ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. ఇచ్చి ఉంటే నిరుద్యోగిత ఎందుకు కట్టలు తెంచుకుంటుంది? స్టార్టప్ ఇండియా,మేక్ ఇన్ ఇండియా,డిజిటల్ ఇండియా నినాదాలు గాలిలో కలిశాయన్నారు.చివరికి ఎక్కడిదాకా వచ్చిందంటే, విధిలేక వీధుల వెంట పకోడీలు అమ్ముకునే పని కూడా ఉపాధి,ఉద్యోగం కిందికే వస్తుందనే స్థాయికి ప్రధాని,హోంమంత్రి భాష్యాలు చెప్పున్నారని.దేశాన్ని ముందుకు నడిపించాల్సిన యువత ఉపాధి లేక నిరాశ నిస్పృహలతో బలవన్మరణాలకు పాల్పడుతున్న ఘటనలనేకం ఉన్నాయన్నారు.బీజేపీ ప్రచారం చేసుకునే 'అచ్చేదిన్' వచ్చి ఉంటే ఇంత మంది యువత విదేశాలకు సక్రమంగానో,దొడ్డి దారినో వెళ్లాల్సిన పరిస్థితి వచ్చేది కాదు కదా అని వారు కేంద్ర ప్రభుత్వంను ప్రశ్నించారు.ఈ విడుదల కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బిజ్జ శ్రీనివాసులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.బాలకృష్ణ, సల్మాన్ బేగ్,ఎండీ.కుతుబ్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీ ఖాన్,శేఖర్, కళ్యాణ్,నాగరాజు,మోసిన్ ఖాన్,మధుకర్, మధు, సునీల్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే





**ఉప్పల్ -నవభూమి:** డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కమాన్ వద్ద 90 లక్షల రూపాయల నిధులతో డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి గారితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా నెరవేరుస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి,డిఈ బాలకృష్ణ,ఏఈ కీర్తి,మాజీ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి,మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 2:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి “అడ్లూరి లక్ష్మణ్ కుమార్” -పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు -ఆలయ మండపంలో.. వేద ఆశీర్వచనం, శ్రీ స్వామివారి ప్రసాదం అందజేసిన ఆలయ ఈవో వెంకట్ రావు

# బుద్ధవనం ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారిగా సీనియర్ జర్నలిస్ట్ మల్లేపల్లి లక్ష్మయ్య

అస శ్రీరాములు. సీనియర్ జర్నలిస్ట్





**హైదరాబాద్, జూలై 2 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణలో ప్రతిష్టాత్మకమైన న్యాన కొండలో బుద్ధవనం ప్రత్యేక అధికారిగా సీనియర్ జర్నలిస్ట్ మల్లేపల్లి లక్ష్మయ్యను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో కూడా కెసిఆర్ ప్రభుత్వంలో 2016 నుండి 2023 వరకు మల్లెపల్లి లక్ష్మయ్య ప్రత్యేక అధికారిగా కొనసా . తెలంగాణలో బౌద్ధ మతానికి సంబంధించిన ఆనవాళ్లు అనేక చోట్ల ఉన్నాయి. అందులో చారిత్రాత్మక అతి పురాతనమైన ప్రాంతం న్యాన కొండ దానిని ప్రపంచ ఖ్యాతి గడించే విధంగా విశేషంగా అభివృద్ధి చేశారు మల్లెపల్లి లక్ష్మయ్య . ఉమ్మడి కరీంనగర్ జిల్లా గోదావరిఖని ప్రాంత నివాసి అయిన మల్లేపల్లి లక్ష్మయ్య వామపక్ష భావజాలంతో ప్రాంతీయంగా పనిచేసారు. ప్రాథమికంగా ఉదయం, వార్త, ఆంధ్రజ్యోతి పత్రికల్లో పనిచేసిన ప్రధానంగా సుప్రభాతం పత్రిక ద్వారా మల్లెపల్లి లక్ష్మయ్యగా పాఠకులకు పరిచయం అయ్యారు. ఆ తర్వాత క్రమంలో సామాజిక నేపథ్యం, దళితుల సమస్యల పైన దినపత్రికలలో వ్యాసాలు రాయడంతో స్వతంత్ర జర్నలిస్టుగా కాల మిస్టిగా పనిచేస్తున్నారు . సామాజిక సమస్యలు, దళితుల సమస్యలు, బౌద్ధమత ప్రచారానికి ఆయన ప్రాధాన్యతనిస్తున్నారు . ప్రధానంగా 1990 దశకంలో ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా సర్పంచులు ఎన్నికైన దళిత ప్రజాప్రతినిధులకు శిక్షణ తరగతులను ఇచ్చారు. వారి వారి హొదాల్లో హక్కులు అధికారాలు రాజ్యాంగ హక్కులపై అవగాహన కల్పిస్తూ అందరికీ పరిచయస్తులయ్యారు . మరోవైపు తెలంగాణ విద్యావంతుల వేదిక ఏర్పాటు సమస్యలపై నిలదీశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రారంభం నుండి ఉద్యమ నాయకుడు కేసీఆర్ కు అండగా నిలిచారు . తెలంగాణ జేఏసీలో కోదండరాముతో పాటు జేఏసీ ఉపాధ్యక్షులుగా సేవలందించారు . ప్రధానంగా దళితుల కోసం ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం కేటాయించే సబ్ ప్లాన్ నిధులు ఇతర కార్యక్రమాలకు మళ్లిస్తున్నారని సబ్ ప్లాన్ నిధులు కేవలం దళితులకు ఖర్చు చేయాలని అనేక సభలు సమావేశాలు నిర్వహించారు. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అసెంబ్లీలో సబ్ ప్లాన్ చట్టం చేసిన కార్యక్రమాల్లో ప్రధాన భూమిక పోషించిన వారిలో మల్లేపల్లి లక్ష్మయ్య ఒకరు . దీనితోపాటు సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ సెంటర్‌ని హైదరాబాద్ యూసుఫ్ గూడా లో ఏర్పాటుచేసి జర్నలిస్టులకు గ్రామీణ ప్రాంత విలేకరులకు అవగాహన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన ప్రజా పాలన ప్రభుత్వం తిరిగి బుద్ధవనం ప్రాజెక్టు ప్రత్యేక అధికారిగా రెండు సంవత్సరాల కాల పరిమితికి నియమిస్తూ జీవో నెంబర్ 197 ప్రకారం ఉత్తర్వులు జారీ చేసింది . టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావంలో కీలక భూమిక పోషించారు. కెసిఆర్‌తో పాటు ప్రతి సమావేశంలో పాల్గొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే శాసనమండలి సభ్యునిగా కానీ, శాసనసభ్యుల ఐతారని ఒక దశలో మంత్రి కూడా అవుతారని అభిమానులు కోరుకున్నారు. కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం బుద్ధవనం ప్రాజెక్టు ప్రత్యేక అధికారిగా పదవి కట్టబెట్టి చేతులు దులుపుకుంది.



# సిపిఐ తెలంగాణ 4వ రాష్ట్ర సభలకు ఆర్థిక సహాయం అందించండి

■ సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు సహదేవ్ పిలుపు




**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, జూలై 2:** తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభలు జయప్రదం కొరకు విరి విరి గా విరాళాలు ఇచ్చి సహకరించగలరని జిల్లా కౌన్సిల్ సభ్యులు కే సహదేవ్ కోరుతూ ఇంటింటికి విరాళాల సేకరణ యాప్రాల్ లో బుధవారం ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ నాయకులు కార్యకర్తలు కలుపుకొని విరాళాలు సేకరిస్తున్నారు. పార్టీ అభిమానులు శ్రేయోభిలాషులు మహాసభలు జయప్రదం కొరకు విరాళాలు విరాళాలు ఇచ్చి సహకరించగలరని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ అల్వాల్ మండల కార్యదర్శి అమరావతి బాబు ఏఐటీయూసీ మున్సిపల్ నాయకులు రవిచందర్ మండల సహాయ కార్యదర్శి వై వెంకటేష్ సిపిఐ జిల్లా నాయకులుపి చంద్రయ్య నరేంద్ర చారి రమేష్ సింగ్ మహిళా నాయకులు సంతోష పద్మ లలిత చిరంజీవి రైతు సంఘం నాయకులు జంగయ్య లలిత తదితరులు పాల్గొన్నారు

# చేనేత కార్మికుల రుణమాఫీ కోసం 33 కోట్లకు పరిపాలన అనుమతులు

■ మంత్రి తుమ్మల- 5691 మంది చేనేత కార్మికులకు లబ్ధి - మంత్రి తుమ్మల

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 2-** ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ కోసం రూ. 33 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల తెలిపారు. దీంతో 5,691 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఇంతకుముందు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 2017 ఏప్రిల్ 1వ తేది నుండి 2024 మార్చి 31 వరకు అన్ని బ్యాంకులు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో చేనేత వస్త్రాల ఉత్పత్తి, వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకొన్న రూ. లక్ష వరకు రుణాల (అసలు, వడ్డీ కలిపి)కే మాఫీ వర్తిస్తుందని మంత్రి తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాల వారిగా లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే కార్మికుల ఖాతాలలో రుణమాఫిని జమ చేయడం జరుగుతుందని అన్నారు. రుణ మాఫీ జరిగిన అనంతరం చేనేత కార్మికులు కోరుకుంటే బ్యాంకర్లు మళ్లీ ఆ మేరకు రుణాన్ని బ్యాంకులు మంజూరు చేస్తాయని మంత్రి పేర్కొన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల సంక్షేమం కోసం దాదాపు 920 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. చేనేత కార్మికులకు ఎల్లప్పుడు పనికల్పించాలనే ఉద్ధేశ్యంతో అన్ని ప్రభుత్వ శాఖలు టి జి సి ఓనుండే వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు, అందుకు అనుగుణంగా ఇప్పటికే 579 కోట్ల విలువైన వస్త్రాలకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఆరర్లు వచ్చాయని అన్నారు. ఇందిరా మహిళాశక్తి చీరల పథకం ద్వారా సిరిసిల్లలోని 16 వేల మరమగ్గాలకు నిరంతరం పని కల్పించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. 193 కోట్లు చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం కార్మికులకు చెల్లించకుండా వదిలేసిన 290 కోట్లను నేతన్నకు చేయూత పథకం కింద కార్మికుల ఖాతాలలో జమ చేశామన్నారు. మా ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా మరోసారి తెలియజేశారు.

## బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును కలిసిన మేడ్చల్ జిల్లా బిజెపి నాయకులు





**కుత్బుల్లాపూర్ - జూలై 2:(నవభూమి ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావును ఆయన నివాసంలో . జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, నందనం దివాకర్, గిరి వర్ధన్ రెడ్డి, శేఖర్ యాదవ్, సాయినాథ్, శ్రీనివాస్ రెడ్డి, మురళీకృష్ణ, శ్రీనివాస్,నరేష్ గౌడ్,సునీల్ బాటిల్,శివానంద్,రేవతి రెడ్డి,పులి రాజు,ఆటో శ్రీనివాస్, శ్రీనివాసరావు, మంజునాథ్, లతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ బిజెపి నాయకులు.

## డా. బీవీ పట్టాభిరామ్ మృతి పట్ల మాజీ ప్రభుత్వ సలహాదారు కె.వి. రమణాచారి సంతాపం



**హైదరాబాద్, జూలై 2 (నవభూమి ప్రతినిధి):** ప్రఖ్యాత ఇంద్రజాలికుడు, రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మానసిక వైద్యుడు డాక్టర్ బీవీ పట్టాభిరామ్ గారి మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రభుత్వ సలహాదారు కె.వి. రమణ చారి తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. డా. పట్టాభిరామ్ తన జీవితమంతా ఇంద్రజాల విద్యను ఓ సాధనంగా మార్చుకొని, మూఢనమ్మకాల నిర్మూలన కోసం ప్రజల్లో విజ్ఞానం, విజ్ఞానం ద్వారా విముక్తి కలిగించే దిశగా కృషి చేశారని రమణ చారి గుర్తుచేశారు. ఆయన సేవలు సామాజికంగా ఎంతో విలువైనవని, అలాంటి మహనీయుడు లేకపోవడం ఓ పూడ్చలేని లోటు అని పేర్కొన్నారు. డా. బీవీ పట్టాభిరామ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించగా, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి తరపున ప్రగాఢ సానుభూతిను తెలియజేశారు.

## తెలంగాణ బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు కలిసిన మల్లారెడ్డి , నందనం దివాకర్



**కుత్బుల్లాపూర్ - జూలై 2:(నవభూమి ప్రతినిధి)** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసిన మేడ్చల్ జిల్ల బిజెపి అధ్యక్షులు మల్లారెడ్డి బిజెపి బిసి మోర్చా తెలంగాణ ప్రదానం కార్యదర్శి ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ పానిణి ప్రభాత్ కన్య మహా విద్యాలయం బృందంతో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది

# ఖర్గే సభను విజయవంతం చేయండి

- పార్టీ నేతలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పిలుపు
- గ్రామస్థాయి నేతలతో నేరుగా ఏఐసిసి అధ్యక్షుడి సమావేశం
- దేశంలోనే మొదటిసారి తెలంగాణతో శ్రీకారం







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 2-** ఈనెల 4న హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలని గ్రామ శాఖ అధ్యక్షుడు మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పిలుపునిచ్చారు. ఈనెల 4న ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పర్యటన నేపథ్యంలో బుధవారం ఆయన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు రోహిన్ రెడ్డి లతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించి మీడియాతో మాట్లాడారు.

గ్రామ శాఖ అధ్యక్షులతో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేరుగా సమావేశం కావడం దేశంలోనే ఇది మొదటిసారి అని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ రాష్ట్రం అనంతరం దేశవ్యాప్తంగా ఈ తరహా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న సభ నేపథ్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వివరించారు. నాలుగో తారీఖు సాయంత్రం మూడు గంటలకల్లా రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మండల శాఖ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ఒకరికి మరొకరు సమాచారం చేర వేసుకొని సమన్వయంతో సభకు విచ్చేసి విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. గ్రామ శాఖ అధ్యక్షులతో ఏఐసిసి అధ్యక్షుడు మాట్లాడే కార్యక్రమానికి మొదటి అవకాశం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చినందుకు అఖిలభారత కాంగ్రెస్ కమిటీకి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం ద్వారా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో నేరుగా కలిసి మాట్లాడే అవకాశం ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున తరలిరావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ నేతలకు పిలుపునిచ్చారు.

# ఎఫ్ఐఆర్ దాఖలుతో తక్షణ న్యాయం

- న్యాయ వ్యవస్థలో మోదీ సర్కార్ సంచలన మార్పులు
- కొత్త నేర చట్టాలతో ప్రజల్లో న్యాయంపై నమ్మకానికి కొత్త రూపం
- బాధితుడికి ప్రాధాన్యత కాలపరిమితిలో న్యాయం



**హైదరాబాద్, జూలై 02(నవభూమి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్ణయాత్మక నాయకత్వం కేంద్ర హెూంమంత్రి సహకార మంత్రి అమిత్ షా దూరదృష్టి ఫలితంగా, భారతదేశ నేర న్యాయ వ్యవస్థలో ఒక చారిత్రాత్మక మార్పు సాధ్యమైంది. మొదటిసారిగా, స్వతంత్ర భారతదేశం యొక్క విలువలు అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పౌరులకు న్యాయం యొక్క హామీని ఇవ్వడమే కాకుండా, కాలపరిమితి పారదర్శక పద్ధతిలో దానిని అందుబాటులోకి తెచ్చే చట్టపరమైన నిర్మాణం తయారు చేయబడింది. 'న్యాయ వ్యవస్థపై నమ్మకానికి స్వర్ణ సంవత్సరం' అనే కార్యక్రమాన్ని ఉద్దేశించి కేంద్ర హెూం వ్యవహారాలు మరియు సహకార మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, 1860 నుండి భారతదేశంలో అమలులో ఉన్న క్రిమినల్ చట్టాలు, ఐపిసి (ఇండియన్ పీనల్ కోడ్), సిఆర్పిసి (క్రిమినల్ ప్రొసీజర్ కోడ్) మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లను బ్రిటిష్ పార్లమెంట్ రూపొందించిందని నొక్కి చెప్పారు. పౌరులకు న్యాయం అందించడం కాదు, వలస పాలనను కొనసాగించడం మరియు బ్రిటిష్ పాలకుల ఆస్తి మరియు అధికారాన్ని రక్షించడం వారి లక్ష్యం. ఈ చట్టాల స్ఫూర్తి న్యాయం కాదు, పాలన మరియు అణచివేత. దశాబ్దాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ వలస చట్టాలను నిలుపుకోవడమే కాకుండా వాటిని మార్చడానికి కూడా ప్రయత్నించలేదు. కానీ ఇప్పుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, దేశం మొదటిసారిగా, స్వతంత్ర భారతదేశం యొక్క విలువలు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజల భద్రత కోసం కొత్త చట్టాలను రూపొందించింది. కొత్త క్రిమినల్ చట్టాలు, భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్య అధినియం మరియు భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతదేశంలోని ప్రతి పౌరుడు సమానమని మరియు వారి జీవితం, ఆస్తి, గౌరవం రాజ్యాంగబద్ధంగా అందించబడిన హక్కులు అత్యున్నతమైనవని భావనపై ఆధారపడి ఉన్నాయి. ఈ కొత్త చట్టాల లక్ష్యం పౌరులకు న్యాయం అందించడం, శిక్షించడం మాత్రమే కాదు - వ్యవస్థీకృత నేరం నిర్వచించబడింది మరియు కఠినమైన శిక్షకు నిబంధనలు చేయబడ్డాయి. ఇప్పుడు బాధితుడికి నిందితుడి కంటే ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఇది ' దాఖలు చేయడం వల్ల ఏమీ జరగదు" అనే ప్రజా భావనను తొలగిస్తుంది మరియు దానిని " దాఖలు చేయడం వల్ల తక్షణ న్యాయం లభిస్తుంది" అనే నమ్మకంతో భర్తీ చేస్తుంది. మోడీ ప్రభుత్వ నాయకత్వంలో రూపొందించిన ఈ కొత్త చట్టాలను అమలు చేస్తున్నప్పుడు, సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించారు. కేసు ప్రాసెసింగ్ వేగంగా, మరింత ఖచ్చితమైనదిగా ఉండేలా చూసుకోవడానికి డిజిటల్ ఫోరెన్సిక్స్, వీడియో కాన్ఫరెన్సింగ్, ఎలక్ట్రానిక్ ఆధారాల గుర్తింపు రియల్-టైమ్ అప్‌డేట్‌లు వంటి చర్యలు చేర్చబడ్డాయి.

నరేంద్ర మోడీ నాయకత్వంలో, ప్రభుత్వం ఇప్పుడు దేశవ్యాప్తంగా ఈ చట్టాల గురించి అవగాహన ప్రచారాన్ని నిర్వహిస్తోంది, తద్వారా ప్రతి పౌరుడు, న్యాయవాది, పోలీసు అధికారి, న్యాయ అధికారి ఈ చట్టాల స్ఫూర్తిని అర్థం చేసుకుని వాటిని ఆచరణలో పెడతారు. భారత చట్టంలో ఈ మార్పు దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది, ఇక్కడ పౌరులకు సకాలంలో న్యాయం, సమానత్వం మరియు గౌరవం లభిస్తుంది. ఈ కొత్త చట్టాల మొదటి సంవత్సరం విజయం భారతదేశ నేర న్యాయ వ్యవస్థ ఇప్పుడు కొత్త యుగం వైపు పయనిస్తోందనడానికి సానుకూల సూచన - ఈ యుగం లో ప్రజలు ఆలస్యం లేకుండా న్యాయం అందుతుందని దృఢంగా నమ్ముతారు. ఈ కొత్త చట్టాలు పూర్తిగా అమలు చేయబడిన తర్వాత, అంతులేని వాయిదాల చక్రం ముగుస్తుంది మరియు ఎఫ్ఐఆర్ దాఖలు చేసినప్పటి నుండి కేవలం మూడు సంవత్సరాలలో న్యాయం అందించబడుతుంది.

# జై స్వరాజ్ పార్టీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడుగా బి.గోపాల్ రెడ్డి



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 2: జై స్వరాజ్ పార్టీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడుగా బి. గోపాల్ రెడ్డిని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ బుధవారం నియమించారు. విస్తృత రాజకీయ అనుభవం ఉన్న గోపాల్ రెడ్డి జై స్వరాజ్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరారు. రైతులు, యువకులు, మహిళలు, మేధావులు, వివిధ ఉద్యమకారులు జై స్వరాజ్ పార్టీలో చేరుతున్నట్లు, గ్రామ స్వరాజ్యం, పేదలు లేని సమాజ నిర్మాణం, అందరికీ, విద్య, వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వివక్ష లేని వ్యవస్థ కోసం జై స్వరాజ్ పార్టీ పని చేస్తోందని కేవస్ఆర్ గౌడ పేర్కొన్నారు. తనకు జై స్వరాజ్ పార్టీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడుగా నియమించిన జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ వారణాసి మురళి కృష్ణ, కర్నూలు జిల్లా అధ్యక్షుడు మునీంద్రా బాబు తదితరులకు గోపాల్ రెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నిర్మాణం కోసం తన శక్తి మేరకు కృషి చేస్తానని ఆయన చెప్పారు.

# భూదేవి నగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మల్కాజిగ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 2: వెంకటాపురం డివిజన్ భూదేవి నగర్ లో గల పార్క్ అభివృద్ధి, సీసీ రోడ్లు వేయించాలని స్థానిక కాలనీవాసులు మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని విజ్ఞప్తి చేశారు. వెంటనే పరిశీలించి సంబంధిత అధికారులకు తెలియజేసి భూదేవి నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో గల చిట్టమ్మ నగర్ లో 12 లక్షల వ్యయంతో కూడిన సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ శ్రీమతి సబితా అనిల్ కిషోర్ గౌడ్ మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ స్థానిక కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు సుదర్శన్, బుద్ధా రెడ్డి,రామ్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మోసిన్, జమిందార్, విజయ శేఖర్, సదానందం, సురేష్, జనార్ధన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మెదక్ ఎంపీ రఘునందన్‌రావును పరామర్శించిన రావుల శేషగిరి



కుత్బుల్లాపూర్ - జూలై 2:(నవభూమి ప్రతినిధి) మెదక్ పార్లమెంట్ సభ్యులు ఫైర్ బ్రాండ్ మాధవనేని రఘునందన్ రావు కుడి కాలుకి శస్త్రచికిత్స జరగడంతో ఈరోజు వారిని ఆసుపత్రిలో పరామర్శించిన బీజేపీ నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జెకె శేఖర్ యాదవ్, వారితోపాటు పద్మ ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, మురళీకృష్ణ, మంజునాథ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# మానవ తరహా సంభాషణలకు మార్గం వేసిన మివి
# భారతదేశపు తొలి స్క్రీన్-రహిత ఏఐ బడ్స్ విడుదల

ఖైరతాబాద్ జూలై 02 (నవభూమి ప్రతినిధి)- భారతీయ వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ మివి, ప్రపంచ సాంకేతికతలో ఒక పురోగతిని ప్రకటిస్తూ - మివి ఏఐ బడ్స్ ను విడుదల చేసింది. ఇది భావోద్వేగపరంగా తెలివైన ఏఐ ప్లాట్‌ఫామ్‌తో లీనమయ్యే ఆడియోను మిళితం చేస్తోంది. పూర్తిగా భారతదేశంలో రూపొందించబడిన మరియు అభివృద్ధి చేయబడిన ఏఐ బడ్స్ స్క్రీన్-రహిత, సహజ సంభాషణ అనుభవాన్ని అందించటమే కాదు , వినియోగదారులు సాంకేతికతతో సంభాషించే విధానాన్ని కూడా పునర్నిర్వచిస్తోంది.సాంప్రదాయ ఏఐ ప్లాట్‌ఫారమ్‌ల మాదిరిగా కాకుండా, మివి ఏఐ మానవ సహచరుడిలా భావించేలా రూపొందించబడింది. జ్ఞాపకశక్తి, సందర్భ-అవగాహన మరియు వ్యక్తిగతీకరించిన సంభాషణల పునాదిపై నిర్మించబడిన మివి ఏఐ ప్రతి సంభాషణతో అభివృద్ధి చెందుతుంది.ఈ సంభాషణలు ఉద్యోగ ఆఫర్ గురించి చర్చించడం నుండి ఇంట్లో పిజ్జా తయారు చేయడంవరకుఉంటాయి.ఏఐవిమిదిభారతీయభాషలలో-హిందీ, తమిళం, తెలుగు, బెంగాలీ, మరాఠీ, కన్నడ, మలయాళం మరియు గుజరాతీ - ఎటువంటి సెట్టింగ్‌లను మార్చకుండా అర్థం చేసుకుంటుంది మరియు ప్రతిస్పందిస్తుంది.మివి సహ వ్యవస్థాపకు లు మరియు సిఎంఓ మిధుల దేవభక్తుని మాట్లాడుతూ "మివి ఏఐ తో, మేము కేవలం ఒక ఉత్పత్తిని ప్రారంభించడం లేదు. మానవ-ఏఐ సంభాషణ యొక్క తదుపరి యుగాన్ని మేము నిర్వచిస్తున్నాము. ఇది భారతదేశం యొక్క ఏఐ క్షణం. ప్రపంచం కోసం భారతదేశం నిర్మించిన ప్రపంచ స్థాయి ఆవిష్కరణ. మా ఏఐ బడ్స్ కేవలం తెలివైనవి కాదు. అవి సహజమైనవి, సున్నితమైనవి మరియు మానవ తరహాలో ఉంటాయి. ఇది ఒక ఉత్పత్తి కంటే ఎక్కువది ఇది కనెక్ట్ అవ్వడానికి ఒక కొత్త మార్గానికి నాంది. ఈ విప్లవానికి నాయకత్వం వహించడం మాకు సంతోషంగా వుంది " అని అన్నారు. ఆమె మరింతగా చెబుతూ "జాతీయ స్థాయిలో ఏఐ అభివృద్ధికి రూ. 2,000 కోట్ల పెట్టుబడి పెట్టడానికి కట్టుబడిన మివి యొక్క ఆవిష్కరణ, భారతదేశాన్ని ప్రపంచ ఏఐ రేసులో సరైన ఆటగాడిగా నిలబెట్టింది. అని అన్నారు. ఈ ఏఐ బడ్స్ ప్రధాన ఆకర్షణలు డిజైన్ - ఏఐ బడ్స్ హవర్ గ్లాస్-ప్రేరేపిత డిజైన్‌ను పరిచయం చేసింది, చెవి యొక్క సహజ వంపుకు సరిపోయేలా ఉంటుంది. రోజంతా సౌకర్యాన్ని అందిస్తోంది. మివి ఏఐ - ఒక సాధారణ మేల్కొలుపు పదం- "హాయ్ మివి" అనడంతో గొప్ప, సందర్భోచిత సంభాషణలను




ప్రారంభించవచ్చు.మివి ఏఐ అనేక అవతార్‌లచే శక్తిని పొందుతుంది. వీటిలో డొమైన్ నిర్దిష్టమైన గురు అవతార్ , ఇంటర్వ్యూయర్ అవతార్ , చెఫ్ అవతార్ , వెల్‌నెస్ కోచ్ అవతార్ , న్యూస్ రిపోర్టర్ అవతార్ వంటివి ఉంటాయి. సాటిలేని ఆడియో టెక్నాలజీ కలిగిన ఈ ఏఐ బడ్స్ సహజమైన సాంకేతికంగా అత్యున్నత ఫీచర్లను కలిగి ఉంది. ఇది 40 గంటల బ్యాటరీ జీవితం కలిగి ఉంది. మివి ఏఐ యాప్ %-% మీ చేతుల్లో పూర్తి నియంత్రణ. గూగుల్ ప్లే స్టోర్ లో ప్రత్యేకంగా అందుబాటులో వుంది. వినియోగదారులను వారి వ్యక్తిగతీకరించిన ఏఐ అసిస్టెంట్‌కు దగ్గరగా తీసుకువస్తుంది. ఇది రూ. 6999 కు ప్రత్యేకంగా ఫ్లిప్ కార్ట్ మివి . ఇన్

# దూలపల్లి సహకార సంఘం బ్యాంకుకు ఐఎస్ఓహెచ్‌వైఎస్
# సర్టిఫికేషన్: శుభాభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్





కుత్బుల్లాపూర్ - జూలై 2:(నవభూమి ప్రతినిధి) దూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఐఎస్ఓ హైవైఎం సర్టిఫికేషన్ అందుకున్న సందర్భంగా ఎమ్మెల్యేనివారిక్యాంపుకార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 5 ఏళ్లుగా ప్రజాప్రయోజనాలకే కట్టుబడి, ఉత్తమ పాలనతో నిరంతరంగా సేవలందించడంతో, ఐఎస్ఓ 9001:2015 హైవైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ను అందుకోవడం గర్వకారణమని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పేర్కొన్నారు. 1960లో స్థాపితమైన ఈ బ్యాంక్, గత 5 సంవత్సరాల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందింది. 2019లో రూ.24.85 కోట్ల డిపాజిట్లు ఉండగా, 2024 నాటికి ఇవి రూ.56.82 కోట్లకు పెరిగాయి. అప్పుల జారీ రూ.21.22 కోట్ల నుంచి రూ.32.26 కోట్లకు, ఆస్తుల విలువ రూ.2.9 కోట్ల నుంచి రూ.9.97 కోట్లకు, లాభాలు రూ.53 లక్షల నుంచి రూ.1.25 కోట్లకు పెరిగినట్లు తెలిపారు.ఈ బ్యాంక్‌కు చెందిన రెండు భవనాలు మరియు ఐదు గోదాముల ద్వారా వార్షికంగా రూ.1.53 కోట్ల అద్దె ఆదాయం లభిస్తోంది. ఈ భవనాలు నాబార్డ్ నుండి రుణంగా పొందిన నిధులతో నిర్మించబడ్డాయి. ప్రస్తుతం బ్యాంక్ నెలకు రూ.1.19 లక్షల ఇఎంఐ చెల్లిస్తోంది.ప్యాక్స్ నిర్వహణ వ్యవస్థ రైతులకు మరియు ఖాతాదారులకు ప్రయోజనకరంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోందని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ బ్యాంక్ అభివృద్ధి ఇతర ప్యాక్స్‌కు ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారుఈ సందర్భంగా ససాకార సంఘం అధ్యక్షుడు నరేంద్ర రాజు వైస్ చైర్మన్ శ్రీందర్ రెడ్డి , డైరెక్టర్లు సిహెచ్ మధుసూదన్ , పి. మల్లేష్ , జి. కృష్ణ యాదవ్ , డి. నరేందర్ప్రి.మధుసూదన్ , ఎం. మదన్ రావుపి.సత్యనారాయణ , సీఈవో శ్రీ కృష్ణ ఇతర మేనేజ్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

# జై స్వరాజ్ పార్టీ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కె. శ్రీనివాస చారి

హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 2: జై స్వరాజ్ పార్టీ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కె. శ్రీనివాస చారిని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ బుధవారం నియమించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా కొడుమూరు మండలం లక్ష్మీ నగర్ గ్రామానికి చెందిన శ్రీనివాస చారికి జిల్లాలో మంచి రాజకీయ అనుభవం ఉన్నది. అనేక ప్రజా సంబంధాలు, విస్తృత రాజకీయ అనుభవం ఉన్న శ్రీనివాస చారి జై స్వరాజ్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరారు. రైతులు, యువకులు, మహిళలు, మేధావులు, వివిధ ఉద్యమకారులు జై స్వరాజ్ పార్టీలో చేరుతున్నట్లు, గ్రామ స్వరాజ్యం, పేదలు లేని సమాజ నిర్మాణం, అందరికీ, విద్య, వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వివక్ష లేని వ్యవస్థ కోసం జై స్వరాజ్ పార్టీ పని చేస్తోందని కేవస్ఆర్ గౌడ పేర్కొన్నారు. తనను జై స్వరాజ్ పార్టీ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ వారణాసి మురళి కృష్ణ, కర్నూలు జిల్లా అధ్యక్షుడు మునీంద్రా బాబు తదితరులకు శ్రీనివాస చారి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నిర్మాణం కోసం తన శక్తి మేరకు కృషి చేస్తానని ఆయన చెప్పారు.

# 15 లోపు అర్హులందరికీ రేషన్ కార్డులు- దళారులను ఆశ్రయించవద్దు

## ఉప్పల్ ఏఎస్ఓ సంధ్య వెల్లడి



**ఉప్పల్ -నవభూమి -** రేషన్ కార్డుల కోసం దళారులను ఆశ్రయించవద్దని ఉప్పల్ ఎఎస్ఓ సంధ్య అన్నారు. బుధవారం తన కార్యాలయంలో నిఘా న్యూస్ తో మాట్లాడుతూ రేషన్ కార్డు కోసం మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని తెలిపారు. ఈ నెల 15వ తేదీలోగా అర్హులందరికీ కార్డులను జారీ చేస్తామని చెప్పారు. కార్డుల కోసం మధ్య దళారులను ఆశ్రయిస్తే మోసపోతారని స్పష్టం చేశారు. డిలీట్ ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని, కార్డులో పేర్లు డిలీట్ దరఖాస్తులను ఆఫీసు వద్ద ఇచ్చి వెళ్లాల్సిందిగా కోరారు. తీసుకున్న డిలీట్ దరఖాస్తుల తో పాటు కొత్త రేషన్ కార్డుల కోసం విచారణ చేపట్టేందుకు అవసరమైన సిబ్బంది పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఏమైనా సమస్యలు ఏర్పడితే కార్యాలయానికి వచ్చి నేరుగా తనను కలవాల్సిందిగా ఎఎస్ ఓ సంధ్య తెలిపారు.

# నాగరాజు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్, జూలై 2 (నవభూమి ప్రతినిధి):** ఈసీఐఎల్ ప్రాంతంలోని ఆక్సీ కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్లాపూర్ డివిజన్ మాజీ వార్డ్ కమిటీ సభ్యుడు పైళ్ల నాగరాజు (పి.ఆర్. నాగరాజ్)ని మంగళవారం నాడు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్శనలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. వారు నాగరాజు ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుండి అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "సామాజిక సేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన నాగరాజు త్వరగా పూర్తిగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు. పరామర్శ సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన నేతలు, అవసరమైన అన్ని విధాలా తోడ్పాటును అందిస్తామని హామీ ఇచ్చారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన కాంగ్రెస్ నేత తవిడబోయిన గిరిబాబు

**ఉప్పల్ - నవభూమి:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తవిడబోయిన గిరిబాబు, ఏఎస్ రావు నగర్ మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి,సర్వీ మురళీ గౌడ్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తోటి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి చర్చించి అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయమని కోరడం జరిగింది



# సీగాచి ప్రమాదంతోనైనా అధికారులు అలసత్వం వీడాలి

## ■ సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ - జూలై 2:(నవభూమి ప్రతినిధి)** సంగారెడ్డి జిల్లా పాశమైలారం లోని సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడులో 19 కార్మికులు మృతి చెందడం అత్యంత విషాదకరమని, ఇలాంటి దుర్ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూడాలంటే రాష్ట్ర ప్రభుత్వంలోని సీఎం,మంత్రులు పర్యటనలకి పరిమితం కాకుండా అధికారుల్లో ఉన్న అలసత్వాన్ని పారద్రోలి చిత్తశుద్ధితో పని చేయించేలా ప్రణాళికలు రూపొందిస్తే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగవని ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పేర్కొన్నారు.

గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో జీడిమెట్ల పారిశ్రామిక వాడలో అనేక పేలుడులు జరిగాయని అందులో కార్మికులు మృతి చెందారని కానీ నాడు మంత్రులు కేవలం ప్రకటనలకే పరిమితమై కనీసం ఆ సంఘటన స్థలాన్ని సందర్శించలేదని, ఎక్స్గ్రేషియా ప్రకటించలేదని, ఆ పరిశ్రమల యాజమాన్యాలపై తూతూ మంత్రంగానే కేసులు పెట్టారని కానీ నేటి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి మంత్రులు సంఘటన స్థలాన్ని సందర్శించడం బాధితులకు కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించడం మంచి పరిణామంగా భావిస్తూ భవిష్యత్తులో అలాంటివి జరగకుండా పరిశ్రమలపై అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండేలా ఒకవేళ నిబంధనలను అతిక్రమించిన ఆ పరిశ్రమలను, పరిశ్రమ యాజమాన్యాలను కఠినంగా శిక్షించే చట్టాలను తీసుకురావాలని,నేటికీ జీడిమెట్ల గాంధీ నగర్ బాలానగర్ పారిశ్రామిక వాడలలో అనేక పరిశ్రమలు ఎలాంటి అనుమతులు లేకుండా కెమికల్ డబ్బాలను నిల్వ చేస్తున్నాయని అన్నారు. అదేవిధంగా నైపుణ్యం కలవాలకు అధిక వేతనాలు ఇవ్వాల్సి వస్తుందని నెపంతో ఎలాంటి నైపుణ్యం లేని వాళ్లను పనులకు ఉపయోగించుకోవడం కార్మికుల యొక్క వివరాలను కంపెనీ నిబంధన వారి ప్రకారం ప్రభుత్వానికి ఇవ్వకపోవడం లాంటివి జరుగుతున్నాయని ఇప్పటికైనా ఇలాంటి పరిశ్రమల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భారత కమ్యూనిస్టు పార్టీగా మహాసభల్లో వీటిపైన చర్చించి పరిశ్రమలలో ఉన్న లోపాలను తెలుసుకోవడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తామని అన్నారు

# దేశానికి మోడల్‌గా తెలంగాణ విపత్తు నిర్వహణ వ్యవస్థ



**(1వ పేజీ తరువాయి)** బుధవారం నాడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో నిర్మల్, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల , వనపర్తి జిల్లాల కలెక్టర్లతో భూభారతి, ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడితే స్వరాష్ట్రంలో పదేళ్లలో ఎదుర్కొన్న భూ సమస్యలకు విముక్తి లభిస్తుందని , సొంతింటి కల నెరవేరుతుందని తెలంగాణ ప్రజానీకం అత్యంత నమ్మకం విశ్వాసంతో మాకు అధికారం అప్పగించారు. వారి నమ్మకాన్ని విశ్వాసాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి ఆలోచనల మేరకు రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా భూభారతి చట్టానికి, అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టాం. చట్టాన్ని రూపొందించడం ఒక ఎత్తైతే దాన్ని అమలు చేయడం మరో ఎత్తు. ఈ చట్టం ఫలితాలు ప్రతి పేదవానికి అందినప్పుడే చట్టం సార్ధకత నెరవేరుతుందన్నారు. ఈ చట్టాన్ని క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాల్సిన గురుతరమైన బాధ్యత మీ అందరిపై ఉంది. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వండి. రెవెన్యూ కార్యాలయానికి వచ్చే సామాన్యుడు సైతం సంతోషపడేలా రెవెన్యూ యంత్రాంగం పనిచేయాలి. ఇందిరమ్మ ఇండ్ల విషయానికొస్తే రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నాకూడాదాని ప్రభావం ఇందిరమ్మ ఇండ్లపై పడకుండా ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నాం. మీరు చేయాల్సింది లబ్ధిదారుల ఎంపిక, ఇండ్ల మంజూరు, నిర్మాణ పనుల పర్యవేక్షణ. ఈ మూడు అంశాలను పకడ్బందీగా పర్యవేక్షించాలి. క్షేత్రస్థాయిలో పర్యటించి ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించాలి. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఈ రెండు పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి . అనర్హులని తేలితే ఇంటి నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేయడానికి వెనకాడ వద్దు. ప్రతి ఇల్లు అర్హులకే అందాలి. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుక అందేలా పర్యవేక్షించాలి" అని సూచించారు.

# పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గం బలి

## ■ కార్మిక సంఘాలు లేని భారత దేశాన్ని పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులకు బహుమానంగా ఇచ్చే 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి: సిఐటియు




**కుత్బుల్లాపూర్ - జూలై 2:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిఐటియు ఆధ్వర్యంలో ప్రగతి నగర్ లోని మున్సిపల్ కార్యాలయం వద్ద జూలై 9వ తేదీ న జరిగే దేశవ్యాప్త సమ్మె పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలనీ కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ సమ్మెకు ప్రజలు ప్రజాతంత్ర వాదులు మద్దతుగా నిలవాలని కోరారు. దేశమంతటా పూర్తిస్తాయిలో లేబర్ కోడ్స్ అమల్లోకి రాకముందే జమ్మూ కాశ్మీర్లో 420 యూనియన్ల రిజిస్ట్రేషన్ లను ఆ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా రద్దు చేసిందన్నారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలు చేస్తామని ప్రకటించి అమలు చేస్తుందన్నారు. ఇటీవలే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటల పని దినంగా నిర్ణయించిందన్నారు. మహిళలు రాత్రి షిఫ్ట్ లలో పనిచేసే విధంగా నిర్ణయం కూడా తీసుకున్నారన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో లేబర్ కోడ్స్ సాకుతో కార్మిక సంఘాల హక్కులను హరించి ,పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు కార్మిక వర్గాన్ని బానిసలుగా కేంద్ర ప్రభుత్వం తయారు చేస్తుందన్నారు. ప్రమాదకరమైన లేబర్ కోడ్స్ రద్దుచేసి కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించే విధంగా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేదానికి కార్మికులందరూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, మున్సిపల్ యూనియన్ నాయకులు చెన్నయ్య, సత్యనారాయణ, నాగ శేషు, నరసింహ, బాలస్వామి, నరసింగరావు , రమేష్, మనీ, లక్ష్మి ,యాదమ్మ, వెంకటమ్మ ,బుజ్జమ్మ, అలివేలు, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ కాలని సమస్యలు తప్పక పరిష్కరిస్తా:

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** రామంతపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ లో నెలకొన్న సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.ప్రగతి నగర్ లో స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావుతో కలిసి పర్యటించారు.కాలనీ ప్రధాన సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ రోడ్స్ గురించి చర్చించడం జరిగింది.అధికారులతో కలిసి పర్యటించారు.సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి,వెంకట్ రావు, కృష్ణమూర్తి,బుచ్చిరెడ్డి, జగదీశ్ రెడ్డి,ప్రవీణ్ గౌడ్,ప్రభాకర్ యాదవ్,శివ ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు,పవన్, జహాంగీర్,సూరాం శంకర్,చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు

## ఖర్గే సభను విజయవంతం చేయాలని నాయకులకు సూచించిన మంత్రి



**ఉప్పల్ -నవభూమి:** మేడ్చల్ మల్కాజిగిరి ఇన్ చార్జీ మంత్రి శ్రీధర్ బాబును ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలిసి పార్టీ బలోపేతం కోసమే చర్చించారు.ఈ నెల 4వ తేదీన జరిగే గ్రామ,మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల బహిరంగ సభకి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పాల్గొంటున్న సభను విజయవంతం చేసేందుకు భారీ ఎత్తున నాయకులు,కార్యకర్తలను తరలించి విజయవంతానికి కృషి చేయాలని వారికి మంత్రి ఆదేశించారు.మొదటిసారి రాష్ట్రానికి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు వస్తున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త తన వంతు బాధ్యతగా గుర్తించి సభను విజయవంతం చేయడానికి నాయకులు కృషి చేయాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి,గడ్డం రవి కుమార్,యువజన కాంగ్రెస్ మాజీ జాతీయ కోఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అశ్వాపురం జులై 2 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ వారం రోజులుగా ఎండతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు నేపద్యంలో మండల ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఇంటి పరిసర ప్రాంతాలలో మురుగునీరు నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమల వృది ఎక్కువగా ఉంటుందన్నారు.

# జులై 4న లాల్ బహదూర్ స్టేడియంలో

# గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి





**కుత్బుల్లాపూర్ – జూలై 2: (నవభూమి ప్రతినిధి)** సిటిప్యాలస్,హచ్ఎఎల్ కాలనీ, గాజులరామారంలో జరిగిన జన సమీకరణ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, శశికళ యాదవ రెడ్డి, గజ్జెల కాంతం, మిథున్ రెడ్డి,నియోజకవర్గం ఇంచార్జ్, గ్రంధాలయ చైర్మన్, పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. జులై 4న లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళన సభను విజయవంతం చెయ్యాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ సంఘం నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీ అత్యాచార బాధితులకు డబుల్ బెడ్ రూమ్‌ల పంపిణీ

- అత్మగౌరవంతో జివించండి
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య






**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, జూలై 2:** బాధితుల పరిస్థితి చూసి భావోద్వేగానికి గురైన చైర్మన్ బక్కి వెంకయ్య , సైబారబాద్ పోలీస్ కమిషనరెట్ పరిధిలోని 38 మంది ఎస్సీ ఎస్టీ అత్యాచార బాధితులకు రెండు పడకల గదుల పత్రాలను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పంపిణీ చేశారు. బుధవారంనాడు సైబారబాద్ పోలీస్ కమిషనరెట్ ఆడిటోరియం నిర్వహించిన కార్యక్రమం బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ బాధితులు ఆత్మగౌరవం తో జివించెందుకు ఇళ్ళ పంపిణీ చెపట్టామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ల సముదాయం వద్ద కిరాణా షాపుల నిర్వహణకు తక్కువ కిరాయితో షాపులను కేటాయిస్తామన్నారు.రెవెన్యూ, పోలీస్ అధికారులు బాధితుల పట్ల మానవత్వం తో వ్యవహరించి అదుకొవాలన్నారు.బాధితులందరికి డబుల్ బెడ్ రూమ్ లను అందజేయాలన్నారు. దేశంలో నే తెలంగాణ రాష్ట్రములో బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ల పంపిణి పై ఎపి,కర్ణాటక తదితర రాష్ట్రాల కమిషన్ చైర్మన్ లు ఇది ఎలా సాధ్యమని వివరాలు తీసుకొని తమ తమ రాష్ట్రాలలో అమలు చెస్తామంటున్నారన్నారు.రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య చెపట్టిన ఈ విన్నూత్న కార్యక్రమానికి సహకరించిన సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,దుద్దిళ్ళ శ్రీధర్ బాబులకు చైర్మన్ బక్కి వెంకటయ్య అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ భక్తి వెంకటయ్య భావొద్వేగానికి గురైనారు. సైబారబాద్ పోలీస్ కమిషనర్ మహంతి మాట్లాడుతూ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చొరవతో బాధితులకు డబుల్ బెడ్ రూమ్ లను అందించడం జరుగుతుందన్నారు.గతంలో జరిగిన సంఘటనలను మరిచి జివితం కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమం లో కమిషన్ సభ్యులు జిల్లా శంకర్,రాం బాబునాయక్ డిసిపిలు కొటిరెడ్డి, సురెష్ ,మేడ్చల్ మాల్కజిగిరి కలెక్టర్ విజయెందర్ రెడ్డి, విజిలెన్స్ కమిటి సభ్యులు వెంకటేశ్వర్లు, డిబిఎఫ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జులై 4న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున హైదరాబాద్ పర్యటన

- గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనలో పాల్గొననున్న కార్గే
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో భేటీ అయిన జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి





**రాజేంద్రనగర్-నవభూమి ప్రతినిధి-** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి నాలుగో తారీఖు ఏఐసీసీ అధ్యక్షుడు హైదరాబాద్ కు రానున్నారు ముఖ్యంగా లాల్ బహుదూర్ స్టేడియంలో గ్రామస్థాయి అధ్యక్షుల సమావేశం లో పాల్గొంటారని చల్ల నరసింహారెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో వివరించారు ఈ కార్యక్రమం ముఖ్యంగా జై బాబు జై భీమ్ జై సంవిదన్ ప్రధానంగా కార్యక్రమాల కోసం వివరించనున్నారు కనుక రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఉన్న ముఖ్య నాయకులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కూడా ప్రతి గ్రామస్థాయి లో ఉన్న అధ్యక్షులు పాల్గొనాలని సూచించారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు బొంతు రామ్మోహన్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో సమావేశం అయ్యారు

## కలెక్టర్ మిక్కిలినేని మాన్ చౌదరిని కలిసిన బిజెపి రాష్ట్ర నాయకులు, మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి



**మేడ్చల్ -జూలై2:(నవభూమి ప్రతినిధి)** నూతన కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరీ ని మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన బోడుప్పల్ లో పట్టా భూములను వక్ఫ్ బోర్డు భూములుగా పేర్కొంటూ నిషేధిత జాబితాలో చేర్చి వందలాది ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది...

## 20 తులాల బంగారంతో పాటు లక్ష రూపాయలు దొంగలించిన దుండగులు

### తాళం వేసిన ఇల్లుకు అర్ధరాత్రి దొంగతనం చేసిన కేటుగాళ్లు





**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి:** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హైదర్గూడా లోని కృష్ణా నగర్ కాలనీలో భారీ చోరీ చోటుచేసుకుంది 21 తులాల బంగారంతో పాటు లక్ష రూపాయలను ఎత్తుకు వెళ్ళిన దొంగలు పోలీసుల వివరాల ప్రకారం స్వప్న అనే మహిళ తమ కుటుంబ సభ్యులతో తమ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా ఇంటికి తాళం వేసి లింగంపల్లి కి పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నది తాళం వేసిన ఇల్లును గమనించిన దుండగులు మంగళవారం రోజున అర్ధరాత్రి ఇంటి డోర్ తో పాటు బీరువా డోర్ ను పగలగొట్టి 21 తులాల బంగారంతో పాటు లక్ష రూపాయలు దొంగలించారు విషయం తెలుసుకున్న స్థానికులు సమాచారం స్వప్న కుటుంబానికి చేరవేశారు సప్న ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపులతో పాటు బీరువా తలుపులు పగలగొట్టి బంగారంతో పాటు డబ్బులు దొంగలించారు సప్న కుటుంబ సభ్యులు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టి బంగారం డబ్బులు తీసుకుపోయిన దొంగ కోసం గాలిస్తున్నారు

## పర్యావరణ హితైషి డాక్టర్ బిఎస్‌రావు

**కొత్తగూడెం జులై 2 నవభూమి:** ప్రతినిధి సమాజంలో ఒక్కొక్కరు తమ హోదాను, అవకాశాన్ని బట్టి వివిధ రకాల సేవలు అందిస్తుంటారు. అయితే ఇందులో పర్యావరణ హితంగా కొత్తగూడెంలో ప్రముఖ ఈ ఎన్ టి సర్జన్ డాక్టర్ బి ఎస్ రావు అద్భుత సేవ చేస్తున్నారు.

# ఎంఇఓకు సమ్మె నోటీసు

**మేడ్చల్‌జిల్లా జూలై 2:(నవభూమి ప్రతినిధి)** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలుపరిష్కరించాలని ఘట్కేసర్ ఎంఈఓ కి జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది , ఈ సందర్భంగా సిఐటియు నాయకులు చింతల యాదయ్య ఎన్ సబిత మాట్లాడుతూ దశాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు,పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది ఈ కోడ్ అమలు జరుగుతే కార్మిక సంఘాల ఏర్పాటు కార్మిక హక్కులు అరించబడతాయి జీతాల పెంపుదలకు కార్మిక హక్కుల భేరసారాల శక్తి బలహీన పడుతుంది ఉద్యోగ భద్రత ఉపాధికి గ్యారెంటీ లేకుండా పోతుంది మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని మధ్యాహ్న భోజనాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి ప్రభుత్వ రంగ సంస్థల అమ్మడం ప్రైవేట్ పరం చేయడం ఆపాలి కేంద్ర ప్రభుత్వం స్కీములకు బడ్జెట్ తగ్గించొద్దు స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి కనీస వేతనం అమలు చేయాలి గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలి



అవసరమైన గ్యాస్ సబ్సిడీకి ఇవ్వాలి గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి కాటన్ బట్టల యూనిఫామ్ సామాజిక భద్రత కల్పించాలి , ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ ఘట్కేసర్ మండల్ కమిటీ నాయకులు బి . పుష్ప, శ్రీనివాస్,కడమంచి యాదగిరి కొయ్యడ చంద్రమోహన్,జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# ముద్దాపురం ప్రభాకర్ గౌడ్‌పై కేసు నమోదు

**కుత్బుల్లాపూర్ - జూలై 2:(నవభూమి ప్రతినిధి)** ఈ నెల 30,న హైడ్రా అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పార్కు నందు ఆక్రమణ నిర్మాణం, డాక్యుమెంట్స్ వంటి అంశాల ఆధారంగా ప్రభాకర్ గౌడ్ పై పోలీస్ కేసు నమోదు చేయడం జరిగింది. జీడిమెట్ల రుక్మిణీ ఎస్టేట్ కాలనీవాసులతో, బీజేపీ నాయకులు కలిసి ఫిర్యాదు చేయడంతో అదే రోజు పార్కులో ఆక్రమణలు కూల్చివేయడమే కాకుండా కాంపౌండ్ వాల్ నిర్మించి, పార్క్ బోర్డు ఏర్పాటు చేయడం కాకుండా హైడ్రా అధికారులే పార్కు కబ్జాపై పోలీస్కు ఫిర్యాదు చేయడం పై హైడ్రా కమిషనర్ రంగనాథ్కు హైడ్రా సిబ్బందికి మనస్ఫూర్తిగా జీడిమెట్ల రుక్మిణీ ఎస్టేట్ కాలనీవాసులు మరియు ఆకుల సతీష్, జయశంకర్ టీం ధన్యవాదాలు చెప్పడం జరిగింది. పార్క్ నందు అక్రమన , అక్రమ అనుమతులు, అక్రమ నిర్మాణాలు చేసిన చర్యలు తీసుకోకుండా సహకరించిన



డిప్యూటీ కమిషనర్ మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, ఇంత జరిగిన కనీసం పోలీసులకి ఫిర్యాదు చేయకపోవడం జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం పార్కుల ఆక్రమణదారులకి ప్రత్యక్ష పరోక్ష సహకారం బాధాకరమని %d% ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు క్రిమినల్ కేసు పెట్టాలని అనుమతులు రద్దు చేయాలని పార్కును అభివృద్ధి చేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.

# కేంద్రాన్ని కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి





**కుత్బుల్లాపూర్ - జూన్ 2:(నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని ఇంద్రన్న కాలనీ రాజీవ్ గృహకల్ప లో జరుగుతున్న రోడ్లు,డ్రైనేజీల మరమ్మతులు కాలనీలలో ఉన్న సమస్యలను స్వయంగా తామే వచ్చి పరిశీలించడం జరిగింది. సంబంధిత అధికారులతో మాట్లాడి వారితో చర్చించి తగు పరిష్కారాలకు సలహాలు అందజేయడం జరిగింది. కృతజ్ఞతతో ప్రజలు కె ఎస్ ఆర్ ను శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, రామచంద్రనాయక్, వెంకట్ రెడ్డి, గాలి నాయుడు, మల్లేష్, గట్టయ్య, శివ నాగరాజు యాదవ్, శ్రీను ప్లంబర్, శీను, రవి, శ్రీరామ్ రెడ్డి, కురమయ్య, పితాని శ్రీనివాసరావు, మహిపాల్, అంజి, కనకరాజు, రామస్వామి, మోహన్ రెడ్డి,నవ్య, సరిత రెడ్డి, సత్యవతి, ధనలక్ష్మి, విజయలక్ష్మి, సరిత, రాధా, విజయ, లక్ష్మి, మాధవి, ఇంద్ర, ఐమది,జార్జి, చారి, సునీల్, భాష, వెంకట్రావు, ఎల్లయ్య, స్వామి, రాందాసు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు

## జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తా చాటిన శంషాబాద్ యువకులు

- 2 కాంస్య పథకాలు, ఒకటి రజతం పతకాలు కైవసం

**రాజేంద్రనగర్, జూలై 02 (నవభూమి):** ఇటీవల కర్ణాటక రాష్ట్రం దవనగిరిలో జరిగిన 53వ పురుషుల, 43వ మహిళ సీనియర్, 47వ పురుషులు, 32వ మహిళల జూనియర్, 26వ బాలుర, బాలికల సబ్ జూనియర్ జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో శంషాబాద్ కు చెందిన యువకులు సత్తా చాటారు మూడు పథకాలను కైవసం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని యాదవ్ ఫిట్నెస్ జోన్ శంషాబాద్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ముగ్గురు యువకులు కర్ణాటకలో జరిగిన జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని శంషాబాద్ కు చెందిన దన్నాడ ప్రవీణ్ యాదవ్ సీనియర్ పోటీల్లో 83 కిలోల పవర్ లిఫ్టింగ్ లో విజయం సాధించారు కాంస్య పథకం, స్క్వాట్, రజతం కైవసం చేసుకున్నారు. జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలో 93 వెయిట్ ఎత్తి గాజుల భరత్ కాంస్య పథకం సాధించారు. సబ్ జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో





పాల్గొని 93 కిలోలు బరువు ఎత్తి నవరతన్ కాలియా అనే యువకుడు బ్రాంచ్ రజత పథకం సాధించారు. జాతీయస్థాయిలో పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని పథకాలు సాధించిన ముగ్గురు విజేతలను యాదవ్ ఫిట్నెస్ జోన్ శంషాబాద్ జిమ్ తరపున అభినందించారు

# రేపు దేశవ్యాప్తంగా క్రిస్టియన్‌డేను జరుపుకునేందుకు క్రైస్తవ సంఘాలు సిద్ధం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 2:** భారత దేశంలో క్రైస్తవులు సమాజంవిద్యా వైద్యం భాష వ్యాకరణ తదితర అంశాల్లో అనేకమైన సేవలు అందించిందని ఇండియన్ క్రిస్టియన్ పే సెలబ్రేషన్స్ కోర్ కమిటీ నాయకులు పేర్కొన్నారు సికింద్రాబాద్లోని నిర్వహించిన విలేకరుల సమావేశంలో రెవరెండ్ డాక్టర్ సామ్యూల్ దేవరాజ్ ఫాదర్ రాజు అలెక్స్, రాబర్ట్ సూర్య ప్రకాష్ , ఫాదర్ సామల మైకేల్ , స్లీవా గలేలి పేర్కొన్నారు . ఇకపై ప్రతి ఏడాది జులై 3వ తేదీన దేశవ్యాప్తంగా ఇండియన్ క్రిస్టియన్ డే సెలబ్రేషన్స్ నిర్వహించుకోవాలని క్రైస్తవ సంఘాలకు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం 6 గంటలకు సికింద్రాబాద్లో గల వైఎంసిఏ గ్రౌండ్లో అన్ని క్రైస్తవ సంఘాల పాస్టర్లు నాయకులు , చర్చి పెద్దలు సభ్యులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం జూలై 3వ తేదీని ఇండియన్ క్రిస్టియన్ డేగ ప్రకటించాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

# బం పతకాన్ని సాధించిన ప్రణతి లాలిత్యను అభినందించిన వైయస్సార్



**మేడ్చల్– జూలై 2:(నవభూమి ప్రతినిధి)–** మున్సిపల్ ఎదులాబాద్ కు చెందిన ఎర్రోళ్ల ప్రణతిలాలిత్య అథ్లెటిక్స్ పోటీలో బం పతకం! సాధించింది. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్రాజ్లో ఈనెల 22 నుంచి 24 వరకు జరుగుతున్న 23వ జాతీయ జూనియర్ అండర్–20 ఫెడరేషన్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ –2025లో చప్రణతిలాలిత్య పాల్గొన్నారు. మహిళల 100 మీటర్ హరస్ జూనియర్ విభాగంలో ఆమె 14.42 సెకన్లలో గమ్యాన్ని చేరుకొని ప్రథమబిస్థానంలో నిలిచింది. ఈసందర్భంగా చాంపియన్ షిప్ అధికారులు ప్రణతిలాలిత్యను అభినందించి బం పతకాన్ని అందజేసిన సందర్భంగా మాజి ఎంపీపి మేడ్చల్ కాంటెస్టడ్ ఎమ్మెల్యే ఏనుగుబిసుదర్శన్‌బిరెడ్డి ఆ అమ్మాయిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసిసారు. ఈ కార్యక్రమంలో అవుషాపూర్ మాజి సర్పంచ్ కావేరి మచ్చేందర్ రెడ్డి , మల్లేష్ మురళి వేంకటెశ్ తదితరులు పాల్గొన్నారు

# మంద కృష్ణ మాదిగను కలిసిన, బిజెపి నాయకులు రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ – జూలై 2:(నవభూమి ప్రతినిధి)** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితరులు

# యువ వికాస్ - విద్యతో శక్తివంతం, విలువలతో వికాసం

## ■ ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రేరణాత్మక సభ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 2:** ఈరోజు ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్, శాఖ, దిల్‌సుఖ్‌నగర్‌లో ఒక మేధోప్రేరణ, జీవన మార్గదర్శక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త, జాతీయ సలహాదారు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ $320^{E}$ జిల్లా యువ శక్తి అభివృద్ధి చైర్మన్ డా. లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి చిన్నారుల నుంచి హై స్కూల్ విద్యార్థుల వరకు అందరితో మానసిక, బౌద్ధిక వికాసంపై విలువైన సందేశాలను పంచుకున్నారు.

**ముఖ్య అంశాలు:**

1 "సెల్‌ఫోన్ వాడకాన్ని ఎలా నియంత్రించాలి?"

డిజిటల్ ప్రపంచం యువతను ఎలా ఆకర్షిస్తోందో స్పష్టంగా వివరించి, పిల్లలకు ఎలా మెరుగైన డిజిటల్ వ్యవహార శైలి నేర్పించాలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు.

"సెల్‌ఫోన్ ఆట కాదు, సాధనం. పిల్లలు దానిని బానిసల్లా కాకుండా, పనిముటిగా ఉపయోగించాలి" అని డా. స్పష్టం చేశారు.

2 "విద్యలో విజయం సాధించేందుకు అకాడెమిక్ సిద్ధత ఎలా ఉండాలి?"

పిల్లల దినచర్య, పఠనశైలి, నిద్ర, ఆహారపు అలవాట్లపై ప్రాధాన్యత వివరించి "నిత్య అభ్యాసమే విజయం దిశ. పరీక్షల కోసం చదవొద్దు జీవితాన్ని మలచుకునేందుకు చదవండి" అనే శక్తివంతమైన సందేశాన్ని ఇచ్చారు.

3 "పర్యావరణ పరిరక్షణపై పిల్లలకు స్ఫూర్తి నూర్పించాలి"

చిన్నతనం నుంచే మొక్కలు నాటడం, నీటి పరిరక్షణ, వృథా నివారణ వంటి మార్గాలను పిల్లలకు నేర్పించే ప్రాముఖ్యతను వివరించారు.

"ప్రకృతిని ప్రేమించటం అనేది పాఠ్యాంశం కాదు %–% జీవనాశయం కావాలి" అన్నారు.



**విద్యార్థుల స్పందన:**

విద్యార్థులు ప్రేరణతో కూడిన ప్రశ్నలు అడిగి చురుకైన చర్చలో పాల్గొన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ఈ కార్యక్రమం పరీక్షలకు మానసికంగా సిద్ధం చేయడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. చిన్నతరగతుల విద్యార్థులకు విలువలతో కూడిన కథనాలు, ఉదాహరణలతో సహజీవన శక్తిని అందించారు.

పాల్గొన్నవారు:

ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ శారద, ప్రిన్సిపాల్ శిరీష , టీచర్లు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం ద్వారా తమ బోధనా విధానాలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకునే దిశగా ఉత్సాహం పొందారు.

**ముగింపు సందేశం:**

స్కూల్ మేనేజ్‌మెంట్, డా. గోపాల్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, "ఇలాంటి కార్యక్రమాలు మా విద్యార్థుల జీవితాల్లో దీర్ఘకాలిక మార్పును తీసుకొస్తాయి. ఇది మేము గుర్తుండిపెట్టుకునే ఒక జ్ఞాపకదినం." అని పేర్కొన్నారు.









# జూలై 4న లాల్ బహాదూర్ స్టేడియంలో గ్రామస్థాయి డివిజన్ అధ్యక్షుల సమ్మేళనం,సభను విజయవంతం చేయాలి

## ■ కాంగ్రెస్ కొలను హనుమంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ – జూలై 2:(నవభూమి ప్రతినిధి)** ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన సందర్భంగా జులై 4న లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించే గ్రామ స్థాయి, డివిజన్ అధ్యక్షుల సమ్మేళన సభ విజయవంతం చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్.ఎల్. సి బస్వరాజు సారయ్య, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కో – ఆర్డినేటర్స్ శశికళ యాదవ రెడ్డి, గజ్జెల కాంతం, ఏ –పి మిథున్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ముఖ్యఅతిథులుగా%వా%హెచ్ఎఎల్ కాలనీ, గాజులరామారంలోని సి టీ ప్యాలస్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సభకు ముఖ్య నాయకులు అందరూ హాజరై



ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జ్ ఖర్గే సందేశాన్ని అన్ని వర్గాల ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాలు, ఐఎన్టీయూసీ నాయకులు, ఎన్ యుఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయండి

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ పిలుపు




**చర్ల జులై 2 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఈ నెల 4వ తేదీన హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోవు సభలో 15వేల మంది గ్రామస్థాయి నాయకుల సమక్షంలో ఏర్పాటు చేయబోయే జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ భారీ బహిరంగ సభకు ప్రధాన అతిథిగా భారత జాతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరుకానున్నారు. అలాగే ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్, ఇతర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు జిల్లా అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు, వైస్ ప్రెసిడెంట్లు, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు, అనేకమంది కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొననున్నారు. కావున ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా నల్లపు దుర్గాప్రసాద్ కోరారు

# నిమ్మ వాగుపై బ్రిడ్జిని నిర్మించాలి

## సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్



**ఏన్కూరు, నవభూమి, జూన్ 2 :** మండలం పరిధిలో జన్నారం, ఆరికాయలపాడు గ్రామాల మధ్య ప్రవహిస్తున్న నిమ్మ వాగు పై బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు గ్రామాల మధ్య వాగుపై బ్రిడ్జి లేకపోవడం వల్ల వర్షాకాలంలో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిమ్మ వాగుపై బ్రిడ్జి నిర్మాణం వల్ల ఇరువైపులా ఏన్కూరు కొణిజర్ల రైతుల వ్యవసాయ భూములు తో పాటు జన్నారం, ఆరికాయలపాడు, గద్దలగూడెం, శ్రీనివాస్ నగర్, ఉప్పల చెలక, విక్రమ్ నగర్ తో పాటు రఘునాథపాలెం తదితర గ్రామాల ప్రజలకు వెళ్ళటానికి సౌకర్యం కలుగుతుంది అన్నారు.వర్షాకాలంలో వాగు నిండుగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత అనేక సంవత్సరాలు నుండి ప్రభుత్వ అధికారులకు ప్రజా ప్రతినిధులకు విన్నవించినప్పటి కి స్పందించకపోవడం బాధాకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి మంజూరు చేయాలని, ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు బ్రిడ్జి మంజూరు కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు . ప్రభుత్వం సకాలంలో స్పందించకపోతే ప్రజలను సమీకరించి బ్రిడ్జి సాధన కోసం ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. బ్రిడ్జి సాధనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ కోదండరాముని దేవాలయ వార్షికోత్సవం

**చింతకాని, నవభూమి, జూలై 02 :** మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామంలో బుధవారం శ్రీ కోదండ రామున దేవాలయం 8వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు హరి, హర్షవర్ధనాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలని గ్రామం పాడిపంటలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని గ్రామస్తులు స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూచిపూడి బుచ్చిబాబు, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు,తుల్లూరు ఫరీద్ బాబు, కూచిపూడి సురేష్, మునగాల హనుమంతరావు, గ్రామ పెద్దలు ఆళ్ళ శ్రీనివాసరావు, బద్రి కాశి,శివకుమారి గ్రామస్తులు పాల్గొన్నారు

# బోరబండ రౌడీషీటర్ హత్య కేసును ఛేదించిన కూకట్‌పల్లి పోలీసులు

**(1 వ పేజీ తరువాయి)** షాహెద్‌ను హత్య చేయడం ద్వారా బోరబండ పరిధిలో తమ పేరుతో దందాలు, బెదిరింపులతో రౌడీయిజాన్ని సాగిస్తూ గుర్తింపు తెచ్చుకోవాలన్న దురాలోచనతో ముగ్గురు యువకులు కలిసి ఈ హత్యా పథకాన్ని అమలు చేసినట్లుగా పోలీసులు తెలిపారు. రౌడీషీటర్ అయిన షాహెద్‌కు, నిందితుల్లో ఒకరైన సమీర్‌తో పాత కక్షలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సోషల్ మీడియాలో ఇన్స్టా వ్యూస్ ద్వారా వచ్చే అమౌంట్ లో నెల నెలా 5000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వస్తున్నాడు. వారి మధ్య ఉన్న వ్యక్తిగత విభేదాలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చిన పోస్ట్‌లు, ఈ హత్యకు దారితీశాయి. షాహెద్‌ను తొలగిస్తే, అతడి స్థానాన్ని ఆక్రమించి, మనమే దళపతులమవుతాం అనే ఆలోచనతో, స్నేహితుడినే కుట్ర పూరితంగా హత్య చేసినట్లు తెలిపారు.

బోరబండ ప్రాంతంలో ప్రభావం చూపిస్తున్న రౌడీ షీటర్ సయ్యద్ షాహెద్ (26)ను హత్య చేస్తే, అతడి స్థానాన్ని ఆక్రమించుకుని, దందాలు, బెదిరింపులు, భూ వ్యాపారాలు నిర్వహించవచ్చున్న భావనతో ముగ్గురు యువకులు ఓ దారుణమైన కుట్రకు పాల్పడ్డారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫారాలపై తమను తాము లీడర్స్, బాస్ లా చూపించుకోవాలని, ఫేమ్ కోసం, కుట్రపూరితంగా స్నేహితుడినే ప్రాణాలు తీసిన తీరు హృదయ విదారకంగా మారింది.

**స్నేహం ముసుగులో పథకం ప్రకారం హత్య..**

జూన్ 29, 2025న, పవన్ అనే స్నేహితుడి పుట్టినరోజును సాకుగా చేసుకుని, షాహెద్‌ను కూకట్‌పల్లి ప్రకాష్ నగర్ లోని దేవ్ ఇస్తానా హోమ్స్ వెనుక ఉన్న ఖాళీ స్థలానికి తీసుకెళ్లారు. పథకం ప్రకారం అక్కడ ఎక్కువ మద్యం తాపించి, స్నేహితుడిని మత్తులోకి నెట్టి, సాజిద్ (ఏ2) పగిలిన మద్యం సీసాతో షాహెద్ గొంతుపై పొడవగా, మున్నా (ఏ1), సమీర్ (ఏ3) రాళ్లతో తలపై మోదారు. దీంతో షాహెద్ అక్కడికక్కడే మరణించాడు.

**నిందితుల అరెస్టు రిమాండ్...**

ఏ1: వై. హనక్ మున్నా (25), ఏ2 ఎండీ సాజిద్ (24), ఏ3: ఎండీ సమీర్ ఖాన్ అలియాస్ దగడ్ సమీర్ అలియాస్ పోతురాజు (25) లను అరెస్టు చేశారు. నిందితుల నుండి మద్యం సీసాలు,రక్తపు మరకలతో ఉన్న రాళ్లు, నిందితుల దుస్తులు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

**సమీర్ (ఏ3) ది భయపెట్టే నేర చరిత్ర...**

సమీర్ ఖాన్ మీద జూబ్లీహిల్స్, సనత్‌నగర్, ఎస్‌ఆర్ నగర్, బాచుపల్లి పోలీస్ స్టేషన్లలో పలు క్రిమినల్ కేసులు ఉన్నాయి. 2020లో చోరీ, 2022లో మరో చోరీ, 2023లో మహిళపై వేధింపులు, 2024లో హత్య కేసులో నిందితుడిగా ఉన్న ఇతడు ప్రస్తుతం బోరబండ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్‌గా చలామణి అవుతున్నాడు.

ఈ హత్య యువత ఆలోచించాల్సిన సందేశాన్ని ఇస్తోంది. సామాజిక మాధ్యమాల్లో ఫేమ్ కోసం, తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఓ సమయంలో స్నేహితులుగా కలిసి తిరిగిన యువకులు, సోషల్ మీడియాలో తమకి 'రౌడీ బ్రాండ్' తెచ్చేందుకు, స్నేహితునే కుట్రపూరిత హత్య చేయటం ఈ సమాజంలో ఎదుగుతున్న హింసాత్మక భావజాలానికి నిదర్శనం గా మారింది. ఫేమ్ వచ్చే సంగతి పక్కన పెడితే..చేసిన పాపానికి ఇప్పుడు యువకులు జైలు ఊచలు లెక్కపెట్టే పరిస్థితికి వచ్చింది.

కాగా ఈ కేసు నమోదు అయిన 24 గంటల్లోనే, కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ రాజేష్ సబ్‌ఇన్‌స్పెక్టర్ల బృందం కలిసికట్టుగా విచారణ చేపట్టి, ఆధారాలతో పాటు సాంకేతిక విశ్లేషణ ద్వారా నిందితులను అరెస్ట్ చేయగలిగారు

# గ్రామ సంఘం ఆఫీస్ బేరర్స్‌కు మూడు రోజులుగా శిక్షణ కార్యక్రమం

**అశ్వాపురం జులై 2 నవభూమి:** అశ్వాపురం మండలం ఎంఎంఎస్ ఆఫీస్ అశ్వాపురం కార్యాలయం నందు నూతనంగా ఎంపికైన గ్రామ సంఘం ఆఫీస్ బేరర్స్ వారికి మూడు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించి బుధవారం ముగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేర్ఫ్ స్వయం సహాయక సంఘాలు గ్రామ సంఘాలు, పంచ సూత్రాలు పాటించి ఉత్తమ సంఘాలు, గ్రామ సంఘంగాలుగా రూపొందించటుకు తప్పనిసరిగా పాటించవలసిన నియమాలు, కట్టుబాట్లను అనుసరింప చేయటం, గ్రామ సంఘం ఓబీలు విధులు బాధ్యతలు నిర్వర్తించటం కొరకు సమావేశాల నిర్వహణ, పంచ సూత్రాలు, పుస్తక నిర్వహణ చేయడం తోపాటు 2025 – 26 సంవత్సరం ఆర్థిక లక్ష్యం బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి ద్వారా సభ్యులకు రుణాలమంజూరు చేయుట, వడ్డీ లేని రుణాలు, సామాజిక భద్రత పథకాలు లోన్ బీమా,ప్రమాద బీమా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకం ద్వారా గ్రామ సంఘ సహాయకులు విధులు బాధ్యతలు వివరించడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునే విధానాలు శిక్షణలో అవగాహన కల్పించడం జరిగింది. పామ్, నాన్ ఫామ్, పోషకాహారం, జండర్, ఎంటర్ప్రైజెస్, తదితర కార్యక్రమాలతో ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేసుకొని పేదరిక నిర్మూలన కార్యక్రమాల్లో



పాలుపంచుకోవాలని గ్రామ సంఘ పదాధికారులకు శిక్షణ కార్యక్రమంలో వివరించడం జరిగింది. ట్రైనింగ్ ఇచ్చినవారు ఈ కార్యక్రమంలో పాలమూరు మహ సమైక్య సీనియర్ సిఆర్పిలు వెంకటేశ్వరమ్మ, సలీమా బేగం, వెలుగు మండల సమైక్య అధ్యక్షురాలు కుంజ సునీత, కార్యదర్శి పాయవాణి, కోశాధికారి కుంజ సుజాత, సేర్ఫ్ ఉద్యోగులు, ఏపియం సత్యనారాయణ, శ్రీరామ్, ఐకెపి సీసీలు కాటసాని రాధ రెడ్డి, కళావతి, చిలకా శోభారాణి, విజయలక్ష్మి, అకౌంటెంట్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలను అరికట్టాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

**చర్ల జులై 2 నవభూమి ప్రతినిధి:** ఈనెల 9వ తారీఖున అన్ని ప్రజాసంఘాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో సత్యనారాయణపురం గ్రామ శాఖ నేతృత్వంలో రెండు రోజులపాటు నిర్వహించిన సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులలో ఆయన .సిపిఎం పార్టీ నిర్మాణం పని పద్ధతులు అనే అంశాన్ని బోధించి మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం దొడ్డిదారిని తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకించి బిజెపి ప్రభుత్వాన్ని కట్టడి చేయాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒంటెద్దు పోకటితో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసాయని ఆయన విమర్శించారు. అర్హత లేని ధనికులకు ఇందిరమ్మ ఇల్లు కట్టబెట్టి నిరుపేదల నడ్డి విరిసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఓటును నోట్ తో కొనుక్కొని ఖర్చుపెట్టిన



సొమ్ములకు మూడు, నాలుగు వంతులు మూటలు కూడా పెట్టుకోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించడం మినహా ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని ఆయన ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటి తీర్చక గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం దారిలోనే ప్రయాణిస్తుందని ఆయన విమర్శించారు. విచ్చలవిడిగా ఇసుక ర్యాంపులు అనుమతులు ఇచ్చి రహదారులు ఏ ఒక్క రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోగా నిధులు మంజూరు చేయడం లేదని ఆయన మండిపడ్డారు.